www.jananinadam.com
Follow :
# జననినాదం
తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

జిల్లా వారిగా విలేకర్లు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 286 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | బుధ వారం 28-05- 2025 | పేజీలు : 8 | వెల : రూ.2.00



## పాకిస్థాన్ పరువు తీసేసిన అసదుద్దీన్ ఒవైసీ..

- ప్రధాని షరీఫ్, ఆర్మీ చీఫ్ లను స్టుపిడ్ జోకర్లు అంటూ మండిపడ్డ ఒవైసీ
- కనీసం కాపీ కొట్టడం కూడా రాని దద్దమ్మలంటూ ఎద్దేవా
- షరీఫ్ కు పాక్ ఆర్మీ చీఫ్ బహుకరించిన ఫొటోపై విమర్శలు
- 2019లో చైనా సైనిక విన్యాసాల ఫొటోను ఉపయోగించారని వెల్లడి
- కువైట్‌లో భారతీయ సమాజంతో మాట్లాడుతూ ఓవైసీ వ్యాఖ్యలు

2వ పేజీలో...



## ఉగ్రవాదాన్ని యుద్ధ వ్యూహంగా వాడుతున్న పాకిస్థాన్..

### దానికి సరైన రీతిలో బదులిస్తాం ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన గుజరాత్ అర్బన్ గ్రోత్ స్టోరీ 20వ సంబరాల్లో ప్రధాని మోదీ పాల్గొని మాట్లాడారు. ఉగ్రవాదం పరోక్ష యుద్ధం కాదు అని, ఇది యుద్ధ వ్యూహంగా మారిందని, పాకిస్థాన్ మనపై యుద్ధానికి దిగుతోందని ప్రధాని మోదీ ఆరోపించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ఉద్దేశిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మే 6వ తేదీ తర్వాత జరిగిన ఆపరేషన్‌లో మృతిచెందిన వారికి పాకిస్థాన్ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టిందని, దీన్ని ప్రాక్సీ వార్‌గా గుర్తించలేమని మోదీ అన్నారు. ఉగ్రవాదుల మృతదేహాలపై పాకిస్థాన్ జాతీయ జెండాలను పరిచిందని, వాళ్లకు పాక్ మిలిటరీ కూడా సెల్యూట్ చేసిందని ఆయన చెప్పారు. దీని ద్వారా ఉగ్రవాద చర్యలను పరోక్ష యుద్ధంగా పరిగణించరాదు అని, ఇది కావాలని చేస్తున్న యుద్ధ వ్యూహంగా భావించాల్సి వస్తుందని, ఒకవేళ వాళ్లు యుద్ధానికి దిగిగే, అప్పుడు మన సమాధానం కూడా ఆ రేంజ్‌లోనే ఉంటుందని ప్రధాని మోదీ తెలిపారు. దేశ విభజన సమయంలోనే ముజాయిదీన్‌లు ఏర్పడ్డారని, వాళ్లను అప్పుడే ఖతం చేస్తే ఈ సమస్య ఉండేది కాదు అని ప్రధాని పేర్కొన్నారు. కశ్మీర్‌లోకి ప్రవేశించిన ముజాయిదీన్‌లను 1947లోనే అంతం చేస్తే,ఇప్పుడు ఈ సమస్య ఉత్పన్నం అయ్యేది కాదన్నారు. సింధూ నదీ జలాల విషయంలో కుదిరిన ఒప్పందంలో చాలా లోపాలు ఉన్నాయని, సరైన రీతిలో ఆ నదీ జలాల పంపకంపై చర్చలు జరగలేదన్నారు. కశ్మీర్‌లో ఉన్న డ్యామ్‌ల నుంచి ఇసుకను తీసివేసేందుకు కూడా అనుమతులు లేని విధంగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆరోపించారు.

2వ పేజీలో...



## ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

### ఉన్నత పోస్టుల భర్తీలో మోడీ నిర్లక్ష్యం: రాహుల్

న్యూఢిల్లీ,మే27 : ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారి పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతుల చెందిన వారి పట్ల మోడీ ప్రభుత్వం చూపుతున్న వివక్షను వ్యవస్థాగత వివక్షగా రాహుల్ అభివర్ణించారు. ఈ తరగతులకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులను ఎన్‌ఎఫ్ఎస్ (నాట్ ఫౌండ్ సూటబుల్) అని తిరస్కరిస్తున్నారు. ఇది మనువాదం యొక్క కొత్త రూపం అని రాహుల్ ఆరోపించారు.

2వ పేజీలో..



## జూన్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతం ఐఎండీ

## అవినీతికి పెద్దనోట్లే అడ్డంకి

కడప,మే27 : భారతదేశంలో మళ్లీ పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. పెద్ద నోట్ల రద్దుతో దేశంలో అవినీతి తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం చలామణిలో ఉన్న రూ.500 నోట్లను కూడా రద్దు చేసి.. ఆర్థిక లావాదేవీలను డిజిటల్‌లోకి పూర్తిగా మారిస్తేనే అవినీతిని రూపుమాప వచ్చన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వాట్సప్ గవర్నర్స్ తీసుకొచ్చాం అని, ఇది ఒక గేమ్ చేంజర్ అని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం అని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తికి ఈ రాష్ట్రంలో భద్రత కల్పిస్తాం అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కడపలో నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు 2025లో సీఎం ప్రసంగించారు. అన్నదాతకు రూ.20,000 ఇస్తున్నాం.

2వ పేజీలో...




### రూ.500 నోట్లను రద్దుచేయాలి
### డిజిటల్ లావాదేవీలకు మార్చాలి
### అప్పుడే దేశంలో అవినీతి తగ్గుతుంది
### మహానాడు వేదికగా చంద్రబాబు వ్యాఖ్యలు




## కవిత కండిషన్స్..?

2వ పేజీలో...

హైదరాబాద్, మే 27: బీఆర్ఎస్ పార్టీలో కవిత కొనసాగుతారా? లేక తన దారి తాను చూసుకుంటారా? అన్న అంశం ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది. తాను తండ్రికి రాసిన లేఖను కొందరు కావాలనే బయట పెట్టారని కవిత బహిరంగం గానే వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. తన తండ్రి కేసీఆర్ దేవుడని.. కానీ కొందరు దెయ్యాలు ఆయన చుట్టూ ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు కవిత. తద్వారా పార్టీలో కీలక స్థానాల్లో ఉన్న కొందరితో కవితకు పడడం లేదని స్పష్టం అవుతోంది. ఇదిలా ఉంటే.. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు కవిత కొన్ని కండిషన్లు పెట్టినట్లు తెలుస్తోంది. వాటికి ఒప్పుకో కుంటే తనదారి తాను చూసుకుంటానని స్పష్టం చేసినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. సోషల్ మీడియా లోనూ ఈ మేరకు జోరుగా ప్రచారం సాగుతోంది. ఆయా కథనాల ప్రకారం కేసీఆర్ కు కవిత పెట్టిన 6 కండిషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.తనకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కేసీఆర్ వద్ద కవిత డిమాండ్ పెట్టి నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. వర్కింగ్ ప్రెసి డెంట్ లేదా అందుకు సమానమైన హోదా ఇవ్వాలని ఆమె కోరుతున్నట్లు తెలుస్తోంది. ఈ కండిషన్ కు ఒప్పు కోకుంటే తాను పార్టీలో కొనసాగేదే లేదని ఆమె స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. తనను జైలుకు పంపించి.. ఇబ్బందులు పెట్టిన బీజేపీతో ఎప్పటికీ పొత్తు పెట్టుకోవద్ద ని కేసీఆర్ కు కవిత స్పష్టం చేస్తున్నట్లు సమాచారం.



## కొండగట్టులో చెత్త చెదారంతో దుర్గంధ వాసన..



- నిర్లక్ష్యానికి నిదర్శనం చెత్త చెదారంతో ఉన్న క్యూ లైన్
- దర్శనానికి వచ్చిన భక్తుల ఆవేదన...

చొప్పదండి ని.వ మే 27: జగిత్యాల జిల్లా చొప్ప దండి నియోజకవర్గంలోని మల్యా ల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం పెద్ద హనుమాన్ జయ ంతి సందర్భంగా లక్షలాది భక్తుల దర్శనాలతో కాషాయ రంగుతో కళకళలాడుతుంది...ఎంతో లక్షలాదిమంది భక్తిప్రపత్తులతో నియమ నిబంధనలతో గుండంలో పవిత్ర స్నానాలు చేసి స్వామి వారి దర్శనం కొరకు భక్తులు క్యూ లైన్ లో వేచి చూస్తుంటారు.. ఆలయం పరిసర ప్రాంతాలలో క్యూ లైన్ లలో చెత్త చెదారంతో దుర్గంధ వాసన వెదజల్లుతూ భక్తులకు అసౌకర్యంగా ఉందని పలువురు భక్తులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. ఇతర రాష్ట్రాల నుండి మరియు తెలంగాణా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి లక్షలాది భక్తులు స్వామి వారి దర్శనం కొరకు వ్యయ ప్రయాసాలకు ఓర్చుకుని భక్తులు వస్తుంటారు.కోట్లాది రూపాయలు హుండీలో కానుకలు వస్తుంటాయి..

# కవిత కండిషన్స్..?

మొదటిపేజీ తరువాయి...



ఈ మేరకు వివిధ వేధికలపై కేసీఆర్ తో పాటు ముఖ్య నేతలు స్పష్టం చేయాలని ఆమె కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కేసీఆర్ కు రాసిన లెటర్లోనూ బీజేపీతో పొత్తు ఉంటుందని బయట ప్రచారం జరుగుతున్న విషయాన్ని కవిత ప్రస్తావించిన విషయం తెలిసిందే. తాను కేసీఆర్ కు రాసిన లేఖ ఎలా బయటకు వచ్చిందో చెప్పాలని పార్టీని కవిత డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నిన్న కేసీఆర్ ఫామ్ హౌజ్ లో ఉన్న ఇద్దరు, ముగ్గురు ముఖ్య నేతలతో కవిత మాట్లాడినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. లీక్ చేసిన వారి పేర్లు బయటపెట్టాలని.. వారిపై చర్యలు తీసుకోవాలని కవిత స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. అప్పటి వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటానని ఆమె చెబుతున్నట్లు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లోని 7 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులే విజయం సాధించారు. అనంతరం కొన్ని నెలల్లోనే జరిగిన ఎంపీ ఎన్నికల్లో మాత్రం కవిత ఓటమి పాలయ్యారు. అయితే.. కొందరు ఎమ్మెల్యేల వెన్నుపోటు కారణంగానే తాను ఓటమి పాలయ్యానన్నది కవిత వాదన. వీరిలో కొందరిపై చర్యలు తీసుకోవాలని ఆ సమయంలోనే కేసీఆర్ ను కోరినా సీరియస్ గా తీసుకోలేదని కవిత వాపోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా వారిని నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతల నుంచి తప్పించి కొత్త వారికి అప్పగించాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో తాను సూచించిన వారికే నియోజకవర్గ ఇన్చార్జి పదవులు ఇవ్వాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కొన్ని సెగ్మెంట్ల బాధ్యతలను సైతం కూడా తాను సూచించిన వారికే అప్పగించాలన్నది కవిత డిమాండ్ గా తెలుస్తోంది.తెలంగాణ ఉద్యమంలో తాను ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి సంస్థ కీలక పోషించిందని కవిత చెబుతున్నారు. బతుకమ్మ, బోనాలతో తాము తాము చేపట్టిన సంస్కృతిక ఉద్యమం బీఆర్ఎస్ కు కూడా కలిసి వచ్చిందని ఆమె వాదిస్తున్నారు. కానీ, తనకు మినహా జాగృతి నుంచి ఎవరికీ టికెట్లు దక్కలేదని వాపోతున్నట్లు కవిత సన్నిహితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కనీసం 5-10 మంది జాగృతి నేతలకు నియోజకవర్గ ఇన్చార్జులుగా బాధ్యతలు ఇప్పగించాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు మీడియాలో చర్చ సాగుతోంది.


# పాకిస్థాన్ పరువు తీసేసిన అసదుద్దీన్ ఒవైసీ..

మొదటిపేజీ తరువాయి...



ఢిల్లీ,: అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ కుటిల నీతిని ఎండగట్టేందుకు భారత ఎంపీల బృందాలు విదేశాల్లో పర్యటిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా కువైట్ లో పర్యటిస్తున్న ఎంపీల బృందంలో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం కువైట్ లోని భారత సంతతి పౌరులను ఉద్దేశించి అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. ఈ సమావేశంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ లపై ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కనీసం కాపీ కొట్టడం కూడా రాని దద్దమ్మలంటూ ఎద్దేవా చేశారు. భారత్‌కు వ్యతిరేకంగా జరిగిన సైనిక చర్యకు సంబంధించి తప్పుడు జ్ఞాపికను ప్రదర్శించడంపై ఆయన మండిపడ్డారు. వారిని "తెలివి తక్కువ జోకర్లు" (స్టుపిడ్ జోకర్స్) అంటూ ఘాటుగా విమర్శించారు. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'కు ప్రతిగా తాము 'ఆపరేషన్ బున్యాన్-ఉన్-మర్సూస్' నిర్వహించామని, అందులో విజయం సాధించామని చాటుకునేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోంది. ఇటీవల జరిగిన ఓ ఉన్నతస్థాయి కార్యక్రమంలో ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఓ జ్ఞాపికను అందజేశారు. అయితే, ఆ జ్ఞాపికలో ఉన్న పెయింటింగ్, చైనా సైనిక విన్యాసాలకు సంబంధించినదని ఆరోపణలు వచ్చాయి. ఈ కార్యక్రమానికి పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరైనట్లు సమాచారం. అసదుద్దీన్ ఒవైసీ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ పాకిస్థాన్ పరువు తీసేశారు. "ఈ తెలివి తక్కువ జోకర్లు భారత్‌తో పోటీ పడాలనుకుంటున్నారు. 2019 నాటి చైనా ఆర్మీ డ్రిల్ ఫోటోను ఇచ్చి, భారత్‌పై విజయమని చెప్పుకుంటున్నారు. పాకిస్థాన్ ఇలాంటి పనులే చేస్తుంది. కనీసం సరైన ఫోటోను కూడా బహుమతిగా ఇవ్వలేకపోయారు" అని ఒవైసీ దుయ్యబట్టారు. "నకల్ కొట్టడానికి కూడా అకల్ (తెలివి) కావాలని చిన్నప్పుడు స్కూలులో వినేవాళ్లం. ఈ పనికిమాలిన దద్దమ్మల దగ్గర ఆ తెలివి కూడా లేదు" అంటూ హిందీలో వ్యాఖ్యానించారు.అంతా ఫేక్ ప్రచారమే..: పాకిస్థాన్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం ఇది మొదటిసారి కాదని నిపుణులు గుర్తుచేస్తున్నారు. మే 15నపాక్ ఉప ప్రధానిఇషాక్ దార్,ఓ బ్రిటిష్ వార్తాపత్రికలో వచ్చిన ట్లుగా ఓ నకిలీ కథనాన్ని చూపిస్తూ తమ వైమానిక దళాన్ని పొగిడిన ఉదంతం కూడా వివాదాస్పదమైంది. ఆ కథనం నకిలీదని 'డాన్' పత్రిక నిజ నిర్ధారణలో తేల్చింది. మే 7న పహల్గామ్ దాడికి ప్రతిగా భారత బలగాలు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సింధూర్' కింద కచ్చితత్వంతో కూడిన దాడులు చేసిన తర్వాత, పాక్ సైన్యం మే 8, 9, 10 తేదీలలో భారత సైనిక స్థావరాల పై దాడికి యత్నించి, భారత మౌలిక సదుపాయాలకు భారీ నష్టం కలిగించామని ప్రకటించగా, ఆ వాదనలను భారత్

# -'పుడమీ' చిత్రంతో ప్రపంచాన్ని ఆకట్టుకుంటున్న యువ దర్శకుడు....సాయి కళ్యాణ్ నంద్యాల



**-టాలెంట్ ఎవడు సొత్తు కాదు.. సాయి కళ్యాణ్ నంద్యాల**

**-మొరంపల్లి బంజర టు చైనా..**

బూర్గంపాడు మే 27భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి గ్రామానికి చెందిన నంద్యాల ఏడుకొండలు ప్రథమ కుమారుడు సాయి కళ్యాణ్ నంద్యాల ఒక యువ దర్శకుడు సమాజం పర్యావరణ అంశాలపై కట్టుబాటు కలిగిన కథనాలతో, స్వతంత్ర చలనచిత్ర ప్రపంచంలో తనదైన గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఆయన రూపొందించిన డాక్యుమెంటరీ చిత్రం పుడమీ ప్రపంచవ్యాప్తంగా అనేక అంతర్జాతీయ పురస్కారాలను సొంతం చేసుకుంది. పుడమీ చిత్రం పర్యావరణ సమాజ సమస్యలపై ఒక శక్తివంతమైన చిత్రణను అందిస్తుంది. ఈ చిత్రం గౌరవాలకు ఎంపికలకు అర్హత పొందిన ముఖ్యమైన చలనచిత్ర ఉత్సవాలు చేసుకుంటున్నారు. స్మాల్ రిగ్ అవార్డ్స్ (చైనా), గిఫ్ అవార్డ్స్ (గోవా 2024),ఇంటర్నేషనల్ ఇకలాజికల్ టీవీ ఫెస్టివల్ "టు సర్వ్ అండ్ ప్రిజర్వ్" (రష్యా), దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ అవార్డ్స్ (ఎంపిక), వీడియో టేప్ ఫిల్మ్ ఫెస్టివల్, కాలర్ ఫిల్మ్ ఫెస్టివల్ (అమెరికా) డివైన్ ఫిల్మ్ ఫెస్టివల్ విన్నర్ (2024), బ్రిలియన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ (2024), ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ ( 2025 విన్నర్), రూబీ యాంగ్ (రూబీ యాంగ్ / ???) %-% ఆస్కార్ విజేత డాక్యుమెంటరీ దర్శకురాలు (షెంజెన్ సిటీ చైనా) దాదాపు 120 కంట్రీస్ 55 లాంగ్వేజ్ నుంచి 4000 ప్లస్ ఫిల్మ్స్ ను స్మాల్ రిగ్ అవార్డ్ లకు పంపిస్తే ఇండియా నుంచి పుడమి చిత్రాన్ని ఎంపిక చేయడం విశేషం గా నిలిచింది. ఇలా మరి కొన్ని నేషనల్ అవార్డు లు కూడా నామినేట్ కావడం, స్వతంత్రంగా ఈ చిత్రాన్ని నిర్మించడం అనేక సవాళ్లతో కూడి ఉన్నా, తన కృషి, నిబద్ధత మరియు దృఢ సంకల్పంతో సాయి కళ్యాణ్ నంద్యాల ఈ విజయాలను సాధించారు. పుడమి చిత్రాన్ని నిర్మించటానికి ముందుకు వచ్చిన ఆర్వీ సినిమాస్ ( యూ స్ ఏ) ఆర్ వి రెడ్డి అండ్ శ్రీనివాస్ రామిరెడ్డి ఈ కథ చెప్పగానే వెంటనే ఒప్పుకొని చిత్రం గా నిర్మించడం జరిగింది. సాంకేతిక పరిమితుల మధ్య ఆయన చూపించిన విజన్, క్రియేటివిటీ అభినందనీయం. సాయి కళ్యాణ్ నంద్యాల వంటి యువ దర్శకులు కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తున్నారు. ఆయన సినిమాలు కేవలం వినోదం కలిగించడమే కాదు, మానవ సంబంధాలపై పర్యావరణ అంశాలపై మనల్ని ఆలోచింపజేస్తాయి. అంతర్జాతీయ సినిమాల్లో ఆయనకు మంచి భవిష్యత్తు ఉంది. అందరి ప్రేమానురాగాలు ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని సమాజానికి మంచి పేరు తెచ్చే సినిమాలో తీయాలని ప్రేక్షకులు కోరుతున్నారు.

## జూన్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతం

మొదటిపేజీ తరువాయి...

న్యూఢిల్లీ: భారతీయ వాతావరణ శాఖ ఇవాళ కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా జూన్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదు కానున్నట్లు చెప్పింది. జూన్ నెలలో సుమారు 108 శాతం వర్షం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నట్లు ఐఎండీ పేర్కొన్నది. అయితే ఈ వర్షాకాలంలో దేశవ్యాప్తంగా 106 శాతం వర్షపాతం ఉంటుందని, సగటును 87 సెంటీమీటర్ల వర్షం కురవనున్నట్లు ఐఎండీ చెప్పింది. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్‌కు చెందిన కార్యదర్శి ఎం రవిచంద్రన్ ఇవాళ మీడియా సమావేశంలో మాట్లాడారు. వర్షాకాలానికి చెందిన కోర్ జోన్‌లో ఈసారి సాధారణం కన్నా ఎక్కువ ర్షం నమోదు అవుతుందన్నారు. మాన్‌సూన్ కోర్ జోన్‌లో మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఒడిశా ప్రాంతాలు వస్తాయి. నైరుతి రుతుపవనాల సమయంలో ఈ ప్రాంతానికి ఎక్కువ శాతం వర్షం వస్తుంది. ఈ ప్రాంతంలోని వ్యవసాయం మొత్తం నైరుతి మీద ఆధారపడి ఉంటుంది. వాయువ్య భారతంలో ఈసారి సాధారణ స్థాయి వర్షం ఉండనున్నది. ఈశాన్యలో ఈసారి సాధారణం కన్నా తక్కువ వర్షం ఉంటుందని ఐఎండీ పేర్కొన్నది. సెంట్రల్‌తో పాటు దక్షిణ ద్వీపకల్ప భాగంలో సాధారణం కన్నా ఎక్కువ స్థాయిలో వర్షం పడనున్నట్లు ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు.

# అవినీతికి పెద్దనోట్లే అడ్డంకి

మొదటిపేజీ తరువాయి...

మూడు విడతలుగా రైతుల అకౌంట్లో నగదు జమ చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు శుభవార్త చెబుతూ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. ప్రతి వ్యక్తికి ఈ రాష్ట్రంలో భద్రత కల్పిస్తాం. ప్రభుత్వ పనితీరు పైన కూడా ఎప్పటికప్పుడు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపడతాం. పనిచేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. దేశంలో పెద్ద నోట్లు రద్దు చేయండని, డిజిటల్ కరెన్సీ తేవాలని ప్రధాని నరేంద్ర మోడీని కోరా. అన్ని పెద్ద పెద్ద నోట్లు రద్దు చేయాలి, అప్పుడే ఈ దేశంలో పూర్తిగా అవినీతి నశిస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి పూర్తి చేస్తాం. రాయలసీమ సమగ్ర అభివృద్ధి నా బాధ్యత. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఫ్యాక్షన్‌ను అంతం చేశాం. పోయిన ఐదు సంవత్సరాలలో ఇరిగేషన్ కోసం ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. హంద్రీనీవా కాలవ పనులు ఏడదిలో పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. కడపలో కొప్పర్తి, కర్నూలులో ఓర్వకల్‌ను పారిశ్రామికవాడగా అభివృద్ధి చేస్తా. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెడతా. దేశంలో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా నిలిపేందుకు నిరంతరం పనిచేస్తాం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

మొదటిపేజీ తరువాయి...

ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతులకు చెందిన అభ్యర్థులను నాయకత్వ పాత్రల నుండి మినహాయించడానికి కేంద్రం ఉద్దేశపూర్వకంగానే వారిని అనర్హులుగా మార్చేస్తుంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో 60 శాతం రిజర్వ్‌డు ప్రొఫెసర్ పోస్టులు, 30 శాతం అసోసియేట్ ప్రొఫెసర్ పదవులు ఖాళీగా ఉన్నాయి. సమానత్వానికి విద్య ఒక సాధనం అనే బిఆర్ అంబేద్కర్ దృక్పథాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలకు చెందిన వారిని ఉద్దేశపూర్వకంగానే 'నాట్ ఫౌండ్ సూటబుల్' అని తిరస్కరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. కేంద్రం ఈవిధమైన చర్యలతో రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయ ద్రోహానికి పాల్పడుతోంది. ఐఐటిలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు ఇలా అన్నిచోట్ల వీరిపై కుట్ర జరుగుతోంది. వీరు చేసే పోరాటం విద్య కోసమో, ఉపాధి కోసమో చేసే పోరాటం కాదు. ఇది హక్కులు, గౌరవం, భాగస్వామ్యం కోసం చేసే పోరాటమని' అని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాను ఢిల్లీ యూనివర్సిటీ- స్టూడెంట్ యూనియన్ (డియుఎస్‌యు) విద్యార్థులతో మాట్లాడానని.. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు అమలు చేస్తున్న రిజర్వేషన్లకు వ్యతిరేక చర్యపై పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

# ఉగ్రవాదాన్ని యుద్ధ వ్యూహంగా వాడుతున్న పాకిస్థాన్..

మొదటిపేజీ తరువాయి...

సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేసి, మన డ్యాముల్లో నీటి సామర్థ్యాన్ని పెంచుతుంటే, పాకిస్థానీలు ఆగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను 1947లోనే సర్దార్ వల్లభాయ్ పటేల్ తమ ఆర్మీతో వెనక్కి తీసుకోవాలని భావించారన్నారు. 2014లో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో భారత దేశం 11వ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఉండేదన్నారు. కానీ ఇప్పుడు మన దేశం నాలుగవ అతిపెద్ద ఆర్థిక దేశంగా మారిందన్నారు. ఆర్థిక వ్యవస్థల్లో బ్రిటన్‌ను దాటేసినప్పుడు సంతోషంగా ఫీలయ్యామని, ఎందుకంటే ఆ దేశం మనల్ని పాలించిందని, ఎప్పుడు 3వ స్థానానికి వెళ్లాలన్న వత్తిడి ఇప్పుడు దేశంపై ఉందన్నారు. పొరుగు వాళ్లు కూడా సంతోషంగా ఉండాలన్న భావన ఉందని, కానీ మన సామర్థ్యాన్ని సవాల్ చేస్తే, అప్పుడు భారత్ హీరోలకు నిలయంగా మారుతుందని ప్రధాని మోదీ తెలిపారు. మన శరీరం ధారుఢ్యంగా ఉన్నా.. ఒక చిన్న ముల్లు గుచ్చినా.. దాని వల్ల నొప్పి ఉంటుందని, మనకు నొప్పిని కలిగిస్తున్న ఉగ్రవాదం అనే ఆ ముల్లును శాశ్వతంగా పీకేయనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

# కడపలో అట్టహాసంగా టిడిపి మహానాడు

**జెండా ఆవిష్కరించి ప్రారంభించిన చంద్రబాబు**

**తెలుగుదేశం జెండా..జాతికి అండ అన్న అచ్చన్నాయుడు**



కడప,మే27 : అధికారం చేపట్టిన తొలి ఏడాదిలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కడపలో అట్టహాసంగగా ప్రారంభమైంది. కడప అంతటా పసుపుమయమయ్యింది. మూడురోజుల పాటు జరిగే మహానాడుకు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేశ్‌తో పాటు, మంత్రులు అచ్చెన్నాయుడు, కేశవ్, అనిత తదితర నేతలుమాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. చంద్రబాబు ఫొటో ప్రదర్శన, రక్తదాన శిబిరాల్ని ప్రారంభించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి , పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జెండా.. తెలుగు జాతికి అండ అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికపై మంత్రి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకు తెలుగు దండు కదం తొక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక మహానాడు ఈసారి కడపలో ఘనంగా జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. వైసీపీ భూస్థాపితం అయిపోయిన పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. మద్యం, ఇసుక, మైనింగ్ కుంభకోణాలతో జగన్ అండ్ కో టీ-మ్ ప్రజా సంపద దోచుకుందని ఆరోపించారు. వస్తున్నా మీ కోసం అని నాడు చంద్రబాబు భరోసా ఇచ్చారని.. యువగళం పేరుతో తెలుగు ప్రజలకు నారా లోకేష్ అండగా నిలిచారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.అలుపెరగని శ్రామికుడు సీఎం చంద్రబాబు అని ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా నిలబడి పోరాడారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటే ఉన్నతస్థాయికి వెళ్లొచ్చని చెప్పారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. యువగళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని పల్లా శ్రీనివాస్ వెల్లడించారు. వైసీపీ పాలనలో పార్టీ అధ్యక్షుడి నుంచి కార్యకర్త వరకు అనేక ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. వైసీపీ మాదిరిగా గాలికి పుట్టిన పార్టీ కాదని, తమది బడుగు, బలహీనవర్గాల నుంచి పుట్టిన పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలన్నా ఎవరికీ సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న టీడీపీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, ప్రభుత్వం ఏర్పాటుతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కనబరుస్తున్నారని తెలిపారు. అధికారం ఉన్నా.. లేకున్నా.. ప్రజల కోసమే టీడీపీ రాజకీయం చేస్తున్నదన్నారు.

## తన చివరి శ్వాస వరకు కార్మికుల హక్కుల కోసం నిలబడ్డ నాయకుడు బాసాని రాజయ్య

**-బాసాని రాజయ్యకు ఎర్రజెండా నివాళులు అర్పించిన ప్రజాసంఘాల నాయకులు**



మంథని ప్రతినిధి, మే 27: తన చివరి శ్వాస వరకు కార్మికుల హక్కుల కోసం నిలబడ్డ నాయకుడు బాసాని రాజయ్య అని మంథని ప్రజా సంఘాల నాయకులు అన్నారు.మంథని డివిజన్ లో హమాలి సంఘాల వ్యవస్థాపకులు బాసాని రాజయ్య అకాల మరణం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ప్రజా సంఘాల నాయకులు ఆయన మృతదేహానికి మంగళవారం ఎర్రజెండాతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ బాసాని రాజయ్య తన చివరి శ్వాస వరకు కార్మికుల హక్కుల కోసం నిలబడ్డారని మంథని లో మరియు నియోజకవర్గంలో అనేక గ్రామాలలో హమాలి కార్మిక సంఘాలను స్థాపించి వేలాది కార్మికులకు ఉపాధి కల్పించి కార్మికుల హక్కుల కోసం పోరాడాలని అన్నారు. ఆయన మరణం మంథని నియోజకవర్గంలో హమాలీ కార్మిక ఉద్యమాలకు తీరని లోటూ అని ఆయన స్ఫూర్తిగా తీసుకొని హమాలీ కార్మికుల పక్షాన పోరాడుతామని తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, హమాలి సంఘాల నాయకులు ఉన్నారు.

# కొండగట్టులో చెత్త చెదారంతో దుర్గంధ వాసన...

మొదటిపేజీ తరువాయి...

కాని కనీసం పారిశుధ్యం.క్రమంగా లేదని కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అవుతున్నారని ప్రతి సంవత్సరం ఇదే తంతుగా మారిన పట్టించుకునే నాథుడే లేదని భక్తులు అంటున్నారు.. కొబ్బరికాయలు అధిక ధరలకు అమ్ముతున్నారని పలువురు భక్తులు మీడియాకు తెలిపారు.దేశంలో కొండగట్టు ఆంజనేయస్వామికి మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని కొండగట్టులో పరిస్థితి మారడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైన అధికారులు,పాలక వర్గాలలో లో మార్పు వచ్చి కొండగట్టు అభివృద్ధి పరచాలని భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

# పెగడపల్లి మండలంలో భారీ వర్షం

పెగడపల్లి (ధర్మపురి)మే 27 : జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. సాధారణంగా జూన్ నెలలో ఋతుపవనాలు ప్రవేశించి వర్షాలు కురుస్తాయి. కానీ ఈ సంవత్సరం ముందస్తుగానే రుతుపవనాలు ప్రవేశించడంతో పాటు, అల్పపీడనం ఏర్పడడంతో వర్షాలు కురుస్తున్నాయి. మే నెలలో రోహిణి కార్తి ప్రారంభమై ఎండలు తీవ్రంగా ఉంటాయి. ఇలాంటి సమయంలో వానాకాలం ప్రారంభం కాక ముందే రోహిణి కార్తిలో భారీ వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం కూడా మండలంలో భారీ వర్షం కురిసింది. గంటపాటు మంగళవారం కురిసిన భారీ వర్షంతో డ్రైనేజీలు పొంగిపొర్లి, రహదారులపై భారీగా వరద నీరు ప్రవహించింది. దుక్కులు దున్నుకోవడానికి సరిపడా వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కొన్ని కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం తూకం వేయకపోవడంతో కురుస్తున్న వర్షాలకు రైతులు ఆందోళన చెందుతున్నారు.

### భూసమస్యల పరిష్కారంలో సర్వేయర్లు

# నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 27:** భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని లైసెన్స్ సర్వేయర్లు పూర్తిగా తెలుసుకొని ఉండాలని, సమస్యల పరిష్కారంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల శ్రీఉషోదయ పాఠశాలలో ఏర్పాటు చేసిన లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా సర్వే, భూరికార్డుల ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములకు సంబంధించి వివిధ రకాల సర్వే నిర్వహించవలసి ఉంటుందని, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే, ఎఫ్ లైన్ సర్వే వంటి వివిధ సందర్భాలు ఉంటాయని తెలిపారు. సర్వే ప్రక్రియలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని, గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయంలో, సరిహద్దు వివాదాల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ నేపథ్యంలో సర్వేయర్లకు అందించే శిక్షణ ఎంతో ముఖ్యమని, శిక్షణలో ప్రతి అంశాన్ని ఏకాగ్రతతో నేర్చుకోవాలని, చట్టంను సమర్థవంతంగా అమలు చేయాలనితెలిపారు. జిల్లాలో శిక్షణ కార్యక్రమానికి 162 మంది హాజరు కావలసి ఉండగా 153 మంది హాజరయ్యారని తెలిపారు. ఆధునిక సాంకేతికను వినియోగించుకొని సర్వేలో చిత్తశుద్ధితో పని చేయాలని, సర్వే ప్రక్రియలో ప్రతి చర్యను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో 23 వేల 348 మంది

# రైతుల ఖాతాలలో 238 కోట్ల రూపాయల జమ

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 27:** జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 320 కేంద్రాలు ద్వారా 23 వేల 348 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 62 వేల 870 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 238 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 140 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

### హనుమాన్ మందిర

## విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయండి

**ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్**



**జననినాదం,ఇంద్రవెల్లి 27:** మండలంలోని దస్నాపూర్ గ్రామంలో ఈనెల 29న జరిగే హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్ పేర్కొన్నారు.మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామంలో గల రైతు వేదిక భవనంలో కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రులను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం, ఆంధ్ ఆదివాసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖాడే విష్ణు,వ్యవసాయ అధికారి గణేష్ రాథోడ్,ఆంధ్ ఆదివాసీ సంఘం జిల్లా కార్యదర్శి మారుతి, పుండలిక్ పటేల్, కేశవ్,గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి


**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 27:** రైస్ మిల్లర్లు ఖరీఫ్ 2024-25 సంబంధించి సి.ఎం.ఆర్. డెలివరీ నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్లతో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సి.ఎం.ఆర్. డెలివరీ, 2022-23 రబీ ధాన్యం వేలం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ సంబంధించిన సి.ఎం.ఆర్. (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్ ఎ.సి.కె. లక్ష్యాలను సైతం పూర్తి చేసి రబీకి సంబంధించి ధాన్యం ప్రక్రియను ప్రారంభించాలని తెలిపారు. సకాలంలో డెలివరీ పూర్తి చేయని పక్షంలో ధాన్యం దెబ్బతినే అవకాశం ఉంటుందని తెలిపారు. మిల్లుల వారిగా పెండింగ్లో ఉన్న లక్ష్యాల వివరాలను తెలిసుకొని అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో పని చేసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2022-23 రబీకి సంబంధించి ధాన్యం వేలంలో వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని, లేని పక్షంలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, ఆర్.ఐ. మురళీకృష్ణ, సంబంధిత అధికారులు, రైస్మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు భరోసా... భవితకు భద్రత....

- జూన్ 2వ తేదీ నుండి రాజీవ్ యువ వికాసం రుణాల మంజూరు
- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలతో రుణాల పంపిణీ
- పదేళ్ల తర్వాత స్వయం ఉపాధి రుణాలకు ఎట్టకేలకు మోక్షం
- జిల్లా వ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగులకు చేకూరనున్న లబ్ధి
- నెలాఖరులోగా లబ్ధిదారుల జాబితా విడుదల చేయనున్న జిల్లా కలెక్టర్




**జననినాదం,తిర్యాణి 27:** నిరుద్యోగ యువతకు శుభవార్త..! పదేళ్ల నిరీక్షణ పటాపంచలు కానుంది. పదేళ్ల నిస్సహాయ నిరాశ పూరిత పడిగాపులకు కాలం చెల్లనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్వయం ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం అవుతోంది. వందలు.. వేలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు తమ కల సాకారం చేసుకునే సదావకాశానికి కౌంట్ డౌన్ మొదలైంది. నిరుద్యోగుల పాలిట కల్పతరువు లాంటి రాజీవ్ యువ వికాసం పథకం నిజ్జంగానే వికాసం నింపనుంది. ఎంచుకున్న యూనిట్లను లబ్ధిదారుల చెంత చేర్చేందుకు మరికొన్ని రోజుల్లోనే ఆచరణ బాట పట్టనుంది. ఇప్పటికే అర్హులైన అభ్యర్థుల జాబితా సిద్ధం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వేదికగా చేసుకోనుంది. ఎంపికైన వారి జాబితా ప్రకటించడంతో పాటు లబ్ధిదారులకు నేరుగా రుణ మంజూరు పత్రాలు, రుణ మొత్తాన్ని చెక్కుల రూపంలో అందించేందుకు కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. రెండు నెలల క్రితం రుణాలకు దరఖాస్తులు స్వీకరించిన అధికారులు అటు తర్వాత తుది గడువు విధించారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు పెద్ద ఎత్తున ప్రభుత్వ రుణాల కోసం భారీ ఎత్తున దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చింది. 50 వేల నుండి మొదలుకొని 4 లక్షల రూపాయల వరకు ప్రభుత్వ సాయం కింద అందించాలని నిర్ణయించి వివిధ యూనిట్ల జాబితా విడుదల చేశారు కూడా. వచ్చే జూన్ 2వ తేదీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు రుణాలు అందించడానికి విస్తృత సన్నాహాలు చేస్తున్నారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల వేదిక సాక్షిగా.. లబ్ధిదారులకు ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెలాఖరులోగా జిల్లా కలెక్టర్లు లబ్ధిదారుల జాబితా విడుదల చేసి రుణ మంజూరు పత్రాల పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నారు.

### పదేళ్ల నిరీక్షణ పటాపంచలు...!

తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ రుణాలు జాడ లేకుండా పోయిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న హయాంలో ప్రభుత్వ రుణాలన్నీ పడకేశాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ.. ఇలా ఏ శాఖ ఆధ్వర్యంలోనూ ఒక్క రుణం మంజూరైన పాపాన పోలేదు. హుజూరాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక సందర్భంగా అమల్లోకి తెచ్చిన దళితబంధు(అది కూడా కొందరికే ఇచ్చారు) మినహా అసలు ప్రభుత్వ రుణాల జాడే లేని పరిస్థితి. అటు ఉద్యోగాలు లేక.. ఇటు ఆర్థిక ప్రయోజనం అందించే స్వయం ఉపాధి రుణాలు లేక ముప్పుతిప్పలు పడ్డ దుస్థితి. ఈ నిస్సహాయ, నిరాశ నిస్పృహల నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల పాలిట వరమైంది. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ.. సామాజిక వర్గాలకు చెందిన వందలాది మంది నిరుద్యోగులు ఎగిరి గంతేస్తున్నారు.

### జూన్ 2 నుండి రుణ మంజూరు పత్రాలు..

నిరుద్యోగ యువతకు అందించాల్సిన రాజీవ్ యువ వికాసం రుణాలు కొలిక్కి వస్తున్నాయి. జిల్లాల కలెక్టర్లు లబ్ధిదారుల జాబితా విడుదల చేశాకా జూన్ 2వ తేదీ నుండి రాజీవ్ యువ వికాసం చెక్కులను అందించనున్నారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారికంగా వెల్లడించడం విశేషం. రుణ మంజూరు పత్రాలతో పాటు ఆర్థిక మొత్తాన్ని లబ్ధిదారుల అకౌంట్లలో జమ చేయడం జరుగుతుందని చెప్పడం గమనార్హం. మొన్నటి వరకు సిబిల్ స్కోర్ అంశం తెరపైకి రావడంతో గందరగోళంలో పడ్డ అభ్యర్థులు.. అలాంటిదేమీ లేదని స్పష్టత ఇవ్వడంతో గుండె నిబ్బరం చెందిన అభ్యర్థులు ఇప్పుడు అర్హుల జాబితా విడుదల అవుతున్నదని తెలిసీ 'ఎవరికి వస్తుందో.. ఎవరి పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందోనని' ఆందోళన చెందుతున్నారు.

# అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానం అందించిదే విద్య

**అక్షర చైతన్య యాత్రలో ప్రజలకు అవగాహన సుందిళ్ల రమేష్**



**జననినాదం,సిర్పూర్(యు)27:** అజ్ఞానాన్ని తొలగించి మనిషికి విజ్ఞానం అందించిదే విద్య అని అక్షర చైతన్య రథ సారధి సుందిళ్ల రమేష్ అన్నారు. నిరక్ష రాస్యులను అక్షరాస్తులుగా తీర్చి దిద్దాలనే దఢ సంకల్పంతోఆయనో అక్షర చైతన్య దీప్తి అయ్యాడు. అజ్ఞానాంధకారంలో ఉన్న ప్రజలను విజ్ఞానవంతులుగా చేయాలని తలంపుతో మారుమూల అడవి ప్రాంతాల్లోని దట్టమైన అడవుల్లో గుట్టల పైన,కనీస సౌకర్యాలు లేని ఆదివాసి దళిత, గిరిజన , బలహీన వర్గాల ప్రజల వద్దకు గుట్టలెక్కి గూడేల్లోకి వెళ్లి అక్కడి ప్రజలను సమీకరించి అక్షరమే అందరి తలరాతలు మార్చే ఆయుధం అంటూ చదువు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ చైతన్యం చేస్తున్నాడు.తన సొంత ఖర్చులతో వేసవి సెలవు దినాలలో మైక్ కొనుక్కొని పలుకలు బలపాలు, ప్లకార్డులు మరియు ఫ్లెక్సీ చేత పట్టుకొని అడవి బిడ్డల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించాలని వజ్ర సంకల్పంతో మండుటెండల్లో కాలినడకన వెళ్తూ నిరక్షరాస్యులైన ప్రజలను చైతన్య పరుస్తున్నాడు.కాగజ్ నగర్ మండలంలోని చారిగాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు సుందిళ్ల రమేష్. స్వాతంత్రం వచ్చి 78 ఏళు గడుస్తున్నా దేశ అక్షర శాతం 74.04% తెలంగాణ రాష్ట్రం 66.4% కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా 56.7.2% రాష్ట్రంలోనే కుమ్రం భీం జిల్లా స్థానం వెనుకబడి ఉండడం వెనుకబడి ఉండడం చాలా బాధాకరమని సుందిల్ల రమేష్ఆందోళన చెందాడు.రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధికరణ 14 లో భారత దేశ పౌరులంతా సమానమేననీ ఆస్తుల్లో అంతస్తుల్లో విద్య మరియు ఉద్యోగ అవకాశాల్లో సమానంగా ఎదగాలని ఆకాంక్షించారు కానీ అది ఇప్పటివరకు కూడా సాధ్యం కాలేదని ఆయన విచారం వ్యక్తం చేస్తూ,దీనికి అంతటికి ప్రజల్లో అక్షర జ్ఞానం లేకపోవడమే కారణమని గ్రహించాడు.అందుకే ప్రజలంతా అక్షర ఆయుధం చేతబట్టి అందరూ చదవాలి అందరూ ఎదగాలి అంటూ లింగపూర్ మండలము లోని కంచన్ పల్లి గ్రామం లోని గ్రామ పంచాయతీ ఆవరణలో అక్షర చైతన్య యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ప్రజలకు విద్య ఆవశ్యకతను వివరించాడు. ఈ చీకటి బ్రతుకులు మారాలంటే బడి ఈడు పిల్లలందరినీ బడికి పంపాలని, చదువు ఒక్కటే అందరి తలరాతలు మారుస్తుందని వివరించాడు.చదువుకునే వయస్సులో పిల్లలను బాల కార్మికులుగా మార్చవద్దని స్పష్టం చేశారు. మద్యపానం మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఆరోగ్యవంతమైన జీవితంతో ప్రజలు ఆనందంగా ఉండాలన్నారు.ఓటును అమ్ముకోకూడదని అది మన జీవితాలను మార్చే వజ్రాయుధమన్నారు.వన్యప్రాణులను చంపి జైలు పాలు కాకూడదని, పర్యావరణమే మన అందరి ప్రానాలకు రక్షణ పేర్కొన్నారు.మూఢనమ్మకాలను అసలే నమ్మకూడదని తెలిపారు.ఎక్కువ మంది పిల్లలు వద్దు ఇద్దరు పిల్లలు ముద్దు అని తెలిపారు.బాల్య వివాహాలు చేసి బాలికలను బలి పశువులు చేయకూడదన్నారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మీ తలరాతలు మీరే మార్చుకోవాలని తన మాట పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరంఉపాధ్యాయుడు సుందిళ్ల రమేష్ ని గ్రామస్తులు శాలువాతో సత్కరించి అందించారు. కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎల్ సంజయ్ కుమార్ జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ బి. శారద , పంచాయతీ కార్యదర్శి ఎన్ ప్రవీణ్ కుమార్, జెండర్ స్పెషలిస్ట్ బి.రాణి, సాగర్ చునర్కర్ శ్రీష్మ , రాజేశ్వరి,మాజీ సర్పంచి కనక జ్యోతి రామ్, మాజీ రాయి సెంటర్ సార్ మేడీఆత్రం భీంరావు, ఉపసర్పంచ్ మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పిల్లలతో పాటు మేము కూడా అక్షర జ్ఞానం నేర్చు కుంటామని సదస్సుకు విచ్చేసిన ప్రజలంతా ప్రతిజ్ఞ చేశారు.







## మరమ్మతుకు నోచుకోని విరిగిపోయిన మైలురాయి..

### పట్టించుకోని సంబంధిత అధికారులు..



జమ్మికుంట మే 27: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కనే మడిపల్లి మీదుగా ఉప్పల్ కు వెళ్లే దారి పక్కన కిలోమీటర్ సూచిక మైలురాయిని గుర్తుతెలియని వాహనం ఢీకొనగా కిలోమీటర్ సూచిక మైలురాయి బండ విరిగి పక్కనే గల కాలువలో పడింది. నిత్యం వాహనాలతో జనాభాతో కిక్కిరిసి ఉండే జమ్మికుంటమున్సిపల్ పరిధిలో ఉప్పల్ కు వెళ్లే దారి పక్కనగల మైలురాయి లేకపోవడంతోవాహనదారులునానా ఇబ్బందు లు పడుతున్నారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన గల రోడ్డు చిన్నగా ఉన్న కారణంగా భారీవాహనాలు మూలమలుపువద్ద వెళ్లేక్రమంలో మైలురా యి బండ విరిగిపడినట్లు తెలుస్తుంది. ఈ సంఘటన జరిగి మూడు రోజులు ఆయనట్లు స్థానికులు తెలిపారు. ఇకనైనా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు వెంటనేస్పందించివిరిగిపోయిన మైలురా యిని పునర్నిర్మాణించాలని వాహనదారులు స్థానిక ప్రజలు కోరుతున్నారు..

## రాయలసీమ నడిబొడ్డున పసుపు పండుగ జరుగుతుంది

### ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప : కడప జిల్లా వేదికగా తెలుగుదేశం పార్టీ 43వ వసంతం సందర్భంగా మహానాడు కార్యక్రమం ప్రారంభం అయింది. నేటి నుంచి మూడు రోజుల పాటు ఈ మహానాడు కార్యక్రమం జరగనుంది. ఇందులో కార్యకర్తలకు పెద్దపీట వేయడం తో పాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకునేందుకు టీడీపీ సిద్ధం అయింది. పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళిలో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. కాగా వైసీపీ కంచుకోటగా ఉన్న రాయలసీమలో మహానాడు కార్యక్రమం నిర్వహించడంపై స్థానిక ఎమ్మెల్యే మాధవి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాయలసీమ నడిబొడ్డున జరుగుతున్న మహానాడు కార్యక్రమం భవిష్యత్తుకు పునాది అని అన్నారు. టీడీపీ సత్తా ఏమిటో 2024 ఎన్నికల్లో నిరూపించుకున్నామని, కడపలో మహానాడు నిర్వహణ చంద్రబాబు మాకు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని అన్నారు. యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీలో అనేక మార్పులు చోటుచేసుకోబోతున్నాయని, భవిష్యత్తులో వైపీపీ పార్టీని రాయలసీమ నుంచి తరిమికొట్టే ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా మాధవి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ చరిత్రలో నిలిచిపోయే ఈ పసుపు పండుగకు రాష్ట్ర నలుమూలల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున కడపకు వచ్చి చేరుకుంటున్నారని రాయల సీమలో ప్రస్తుతం టీడీపీ మహానాడు పండుగ కొనసాగుతోందని, మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనాలని ఈ సందర్భంగా మాధవి రెడిపిలుపునిచ్చారు.

## దోస్త్.. మేరా దోస్త్

### పక్షుల్లోనూ దీర్ఘకాల మైత్రి



న్యూయార్క్, మే 27: మనుషులు తరచుగా ఒకరికొకరు సహకరించుకోవడం సాధారణమే. బంధుత్వం, పరస్పర సంబంధం లేకున్నా ఈ సహకారం కనిపిస్తూనే ఉంటుంది. ఇలాంటి సహకారం జంతువుల మధ్య కూడా ఉంటుందని నిరూపించడం చాలా కష్టం. కానీ, మనుషుల మాదిరిగా కొన్ని రకాల పక్షులు సైతం పరస్పరం సహకరించుకుంటాయని తాజా అధ్యయనంలో తేలింది. ఈ అధ్యయనంలో భాగంగా ప్రొఫెసర్ డస్టిన్ రుబెన్‌స్టెయిన్ ల్యాబ్ మాజీ పీహెచ్‌డీ విద్యార్థి అలెక్సిస్ ఎర్ల్ నేతృత్వంలోని పరిశోధకుల బృందం ఏకంగా 20 ఏండ్లపాటు ఆఫ్రికన్ స్టార్లింగ్ పక్షుల తీరును పరిశీలించింది. మానవుల మాదిరిగానే ఆ పక్షులు కూడా ఒకదానికొకటి సహకరించుకుంటాయని, సాటి పక్షికి సాయపడితే దాని నుంచి భవిష్యత్తులో తనకూ సాయం అందుతుందన్న అవగాహనతో ఆఫ్రికన్ స్టార్లింగ్స్ మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని ఈ పరిశీలనలో తేలింది. స్టార్లింగ్ సమూహాలు కేవలం సాధారణ కుటుంబాలు మాత్రమే కాదని, అవి చాలా సంక్లిష్టమైనవని, వాటి మధ్య సంబంధం ఉన్నా, లేకున్నా మనుషుల మాదిరిగా దీర్ఘకాల మైత్రితో కలిసే జీవిస్తూ పరస్పరం సహకరించుకుంటాయని రుబెన్‌స్టెయిన్ వివరించారు.

## మొక్క జొన్న కాల్చే యంత్రంతో స్వయం ఉపాధి





జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధిమే 27: మొక్క జొన్న కంకులు కాల్చడం, ఉడికించడం మరియు మొక్క జొన్నతో వివిధ రకాల తిను బండారాలు చేస్తూ, ఇన్నోవేటివ్ ఆలోచనతో స్వయం ఉపాధి పొందుతున్న రైతు మధుకర్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. జిల్లాలోని చిట్యాల మండలం, జూకల్ గ్రామానికి చెందిన మధుకర్ బిటెక్ (సివిల్ ఇంజినీరింగ్) విద్యానభ్యసించారు. ఆర్థిక ఇబ్బందులు వల్ల ఉద్యాబ్యాసం మధ్యలో మానేయాల్సి వచ్చింది.స్వయం ఉపాది కొరకు ఆలోచన చేసిన మధుకర్ 50 వేల రూపాయల విలువతో విద్యుత్తు ద్వారా మొక్క జోక్క కంకులు కాల్చి, ఉడికించే యంత్రాన్ని కొనుగోలు చేశారు. ఈ యంత్రం వినియోగం ద్వారా త్వరగా కంకులు కాల్చడం, ఉడికించడం చేస్తూ ఉపాధి పొందుతున్నారు. నెలకు 30 నుండి 50 వేల రూపాయల వరకు ఆదాయం వస్తుందని మధుకర్ తెలిపారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా డీఆర్డీఓ ద్వారా కేటాయించిన స్టాల్ లో మొక్క జొన్నలు విక్రయిస్తూ ఆదాయం పొందానని ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి స్టాల్ పరిశీలించి కాల్చిన మొక్క జొన్న కంకులు తిని బావున్నాయని అభినందించారని తనకు ఇదొక ప్రేరణగా నిలిచిందని తెలిపారు. మహిళా సంఘాలకు ఉపాధి కల్పనకు ఇలాంటి యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డీఓ కు సూచించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**రైతులు శాస్త్రవేత్తల సలహాలతో పంటలను పండించాలి**

**సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి**

**ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్**



**జననినాదం, ఇంద్రవెల్లి 27:** రైతులు తమ పంట పొలాలలో పండించే పంటలను శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటిస్తే మేలు చేకూరుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామంలోని రైతు వేదిక భవనంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతులు రసాయనాల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయ సాగుపై దృష్టి సారించాలని అన్నారు.రసాయనాల వాడకం వల్ల భూకాలుష్యం పెరిగి,మానవ మనుగడకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు.పురాతన కాలంలో పండించిన పంటలను మళ్ళీ సాగు చేయాలని సూచించారు.ఖానాపూర్ నియోజకవర్గంలో నకిలీ విత్తనాలు,ఎరువులు సరఫరా కాకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు.నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ లు రద్దు

### జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావ్



**జననినాదం, జైనూర్ 27:** డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలుంటాయని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావ్ హెచ్చరించారు.మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సీడ్స్ ఫర్టీలేజర్ వ్యాపారులు నకిలీ విత్తనాలు అమ్మితే వ్యాపార లైసెన్స్ లు రద్దు చేసి కేసులు నమోదు చేస్తాం అన్నారు. రైతులు కూడా నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు అని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లోకేన్దర్, షేకు,లింగు, మాజీ సర్పంచ్‌లు,ఆదివాసీ నాయకులు శంకర్, అమృత్, దత్తు, మండల మాజీ కో అప్షన్ సభ్యుడు ఫేరోజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కోట్నక దౌలత్ రావ్, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఇలాఖాలో తాగునీటి గోస..

### నాలుగు రోజులుగా ఇబ్బంది పడుతున్న పాత కొడంగల్ వాసులు



కొడంగల్, మే 27: సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. కొడంగల్ మున్సిపల్ సమీపంలోని పాత కొడంగల్‌లో నాలుగు రోజులుగా తాగునీరు రాకపోవడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొడంగల్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ తమకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. నాలుగు రోజులుగా నీళ్లు రాకపోవడంతో పొలాల్లోకి వెళ్లి బోరుబావుల వద్ద నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తుందని చెప్పారు. నాలుగు రోజులుగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పటికీ పట్టించుకునే నాథుడే కరవయ్యాడని పాత కొడంగల్‌వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని అన్నారు. నీటి కోసం బోరుబావుల దగ్గరకు వెళ్తే.. పొలానికి నీళ్లు సరిపోవడం లేదని రైతులు చెబుతున్నారని అంటున్నారు. ఇలా తాగునీరు రానప్పుడు అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపడితే బాగుంటుందని సూచించారు. ఒకటి రెండు రోజులు తాగునీరు రావడం లేదంటే సర్దుకోవచ్చు కానీ.. నాలుగు రోజులుగా నీళ్లు రాకపోతే ఎక్కడికి పోవాలని ప్రశ్నిస్తున్నారు. సీఎం ఇలాఖాలోనే ఇలాంటి పరిస్థితి నెలకొనడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లు నీటి ఇబ్బంది అంటే ఏంటో తెలియలేదని.. ఇప్పటి పరిస్థితిని చూస్తుంటే మళ్లీ పాతరోజులు గుర్తుకొస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి గోస తీర్చాలని వేడుకుంటున్నారు.

## జగన్ ఒక చచ్చిన పాము

అనంతపురం: జగన్మోహన్ రెడ్డి మాకు కౌంట్ కూడా కాదని అతను ఒక చచ్చిన పాము అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కామెంట్ చేశారు. నేటి నుంచి కడప వేదికగా జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ఆయన భారీ కాన్వాయతో బయలుదేరారు. అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో కరోనా, ఇతర పరిస్థితులను దృష్ట్యా తాము మహానాడును ఘనంగా నిర్వహించలేకపోయామన్నారు. ఈసారి జగన్ రెడ్డి ఇలాకా లో భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఎప్పటికీ తమ ప్రభుత్వం చేయదని ఆయన స్పష్టం చేశారు. గతంలో సభలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలంటే పరదాలు కట్టడం, చెట్లు కొట్టడం వంటివి చేసేవారని.. అలాంటి అవసరం తమకు లేదన్నారు. మేము ఏ కార్యక్రమం చేసినా బహిరంగంగా ప్రజల మధ్యనే చేస్తున్నామన్నారు. జగన్ రెడ్డిని టార్గెట్ చేయాల్సిన అవసరం తమకు లేదని ఆయనకంత స్థాయి కూడా లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ



**జననినాదం, బెల్లంపల్లి 27:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గతంలో విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్న పూర్వ విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థ వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించిందని కాసిపేట గురుకుల బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఉటూరి సంతోష్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 2017 నుంచి ఇప్పటివరకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువు అభ్యసించలేని స్థితిలో ఉండి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థ ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని,30 రోజులపాటు ప్రతిరోజు మూడు గంటల శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు కళాశాలలో ఈనెల 30 తేదీలోగా దరఖాస్తు పూర్తి చేయగలరని మరిన్ని వివరాలకు కళాశాల పనివేళల్లో సంప్రదించగలరని పేర్కొన్నారు .విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలన్నారు.

## సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన బెల్లంపల్లి విద్యార్థులు



**జననినాదం,బెల్లంపల్లి 27:** మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం స్థానిక తిలక్ స్టేడియంలో పలువురు వక్తలు అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కన్వీనర్ నాతరి స్వామి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకొని అభివృద్ధి చెందాలని కోరారు. క్రీడల వల్ల క్రీడాకారుల్లో స్నేహ భావం పెంపొందుతుందని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులను, కోచ్ సంతోష్ యాదవ్ ను ఆయన అభినందించారు. పతకాలు సాధించిన ఎం. హన్సిత్, శ్రీ నైన్, జి.లాహిత వర్మ, ఐ. చాణక్య, కె.ఈషాన్ వర్మ, ఎ. చిన్మయి చైత్రిక, ఎ. అక్షయ, ఎం. పార్థు, బి. కార్తికేయ, వి సుహాన్, ఎండి. సానియా,ఎం డి. గౌసుద్దీన్, టి. మనో రిత్విక్, డి.దీక్షిత్, బి. లక్ష్మి సహస్ర, మొత్తం 24 మంది మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నగేష్ గోవర్ధన్, రాజన్న, సంతోష్, గణేష్ ఏకదంత మిత్రమండలి సభ్యులు శ్రీనివాస్, క్రీడాకారుల తల్లిదండ్రులు సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పది సప్లిమెంటరీ గట్టెక్కేదెలా?

### ఫెయిలైన విద్యార్థులపై పర్యవేక్షణ ఏదీ?



**హైదరాబాద్,:** ఈ ఏడాది పదో తరగతి వార్షిక పరీక్షలు రాసి ఫెయిలైన విద్యార్థులు ఇప్పటికే కొంత మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. అలాంటి విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షల్లో విజ యం దక్కేలా చొరవ చూపాల్సిన ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వహిస్తున్నారు. ఏ సబ్జెక్టుల్లో విద్యార్థులు ఫెయిలయ్యారో వాటిలో పాసయ్యేలా సం బంధిత అంశాలపై బోధించాలి. కానీ ఆ దిశగా అధికారులు అడుగులు వేయడం లేదు. 2024-25 విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని మార్చిలో జరిగిన పదో తరగతి వార్షిక పరీక్షల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో కలిపి మొత్తం 19,125 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8,266 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాసుకాలేదు. ఇందులో చాలా మంది గణి తం, సైన్స్, ఇంగ్లిష్‌తో పాటు తెలుగు, హిందీలో అత్యధికంగా ఫెయిల్ అ య్యారు. కాగా, గణితం, ఇంగ్లిష్‌కు ట్యూషన్ చె ప్పాల్సిన అవసరం ఉంద ని విద్యార్థులు చెబుతున్నారు. కలెక్టర్ స్పందించి ఈ వారం రోజులకైనా గణితం, ఇంగ్లిష్ లాంటి సబ్జెక్టులపై బోధన చేయించాలని కోరుతున్నారు. కాగా, జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే.

# ముందుడబ్బులు ఎవరిస్తారు..

## ఇందిరమ్మ లబ్ధిదారుల ప్రశ్నలు




మెదక్, మే 27: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో ఊపందుకోవడం లేదు. డబ్బులేని కారణంగా.. నిరుపేద లబ్ధిదారులు ముగ్గు పోసుకునేందుకు ముందుకు రావడం లేదు. మరోవైపు గృహ విస్తీర్ణాన్ని 600 చదరపు అడుగులకు పరిమితం చేయడం కూడా ఈ పథకం ప్రగతికి ప్రతిబంధకమవు తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా.. రేవంత్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చింది. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. ఇళ్ల నిర్మాణానికి అనుమతి పత్రాలు పొందిన 47 వేల 235 మంది లబ్ధిదారుల్లో.. ఇప్పటివరకు కేవలం 17 వేల 982మంది మాత్రమే నిర్మాణ పనులు ప్రారంభించారు. కొందరు అసలు తమకు ఇళ్లు వద్దని చెబుతున్నారు. సిమెంట్, ఇటుక, స్టీలు వంటి వాటి ధరలు భారీగా పెరగడంతో.. లబ్ధిదారులు పనులు ప్రారంభించేందుకు ముందుకు రావడం లేదు. ఇంటి నిర్మాణం మొదలుపెట్టాలంటే.. కొంత మొత్తంలో అయినా డబ్బు అవసరం. బేస్‌మెంట్ వరకు కట్టాలంటే కనీసం లక్షా యాభైవేల వరకు ఖర్చువుతుంది. బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తయ్యాకే లక్ష రూపాయల బిల్లు వస్తుంది. అయితే.. తొలుత లక్షన్నర పెట్టుబడి పెట్టి పనులు ప్రారంభించడం పేదలకు కష్టమవుతోంది. అప్పుచేసి చేసి నిర్మాణం ప్రారంభిద్దామనుకున్నా.. బిల్లులు వస్తాయో, రావోననే ఆందోళన చాలామందిలో ఉంది. ఆర్థికంగా కాస్త మెరుగ్గా ఉన్న లబ్ధిదారులు.. 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపు ఇంటి నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదు. ఇంత చిన్న ఇల్లు కట్టుకుంటే ప్రయోజనం ఏంటనే అభిప్రాయంతో చాలామంది ఉన్నారు. పిల్లలకు, ఏదైనా ఫంక్షన్లు అయినా అసౌకర్యంగా ఉంటుందనే భావనలో ఉన్నారు. కానీ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 600 చదరపు అడుగులకు మించి ఇల్లు కట్టుకుంటే.. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారిగా పరిగణించరని అధికారులు చెబుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు.. మంజూరు పత్రం తీసుకున్న 45 రోజుల్లోపు ఇంటికి అవసరమైన మెటీరియల్.. అంటే స్టీలు, సిమెంట్, ఇటుక, ఇసుక, కిటికీలు, తలుపులు సమకూర్చుకోవాలి. ఈ నిబంధన ఇబ్బందికరంగా ఉందని లబ్ధిదారులు చెబుతున్నారు. మార్క్ అవుట్ ఇచ్చాక.. 90 రోజుల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఇదీ సమస్యగానే ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో మంజూరు పత్రాలను కూడా వెనక్కి ఇచ్చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామాన్ని తొలి విడత పైలెట్ గ్రామంగా ఎంపిక చేశారు. మొత్తం 94 మంది లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేశారు. వీరిలో 56 మంది తమకు ఇల్లు వద్దంటూ మంజూరు పత్రాలు వెనక్కి ఇచ్చేశారు. నిర్మాణం ప్రారంభించేందుకు తమ వద్ద డబ్బులు లేని కారణంగానే మంజూరు పత్రాలను వెనక్కి ఇచ్చామని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు పైలెట్ గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉందని తెలుస్తోంది.

# జూన్ 2 నుంచి కొత్త రెవెన్యూ..

హైదరాబాద్, మే 27: గతంలో రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో), గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్ఏ)లు ఉండేవారు. వీరు భూములకు సంబంధించిన క్షేత్రస్థాయి రికార్డులను నిర్వహించేవారు. అలాగే పలు ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా వ్యవహరించేవారు. అయితే.. ఆ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసింది. ఆ సిబ్బందిని ఇతర శాఖలకు బదలాయించి బాధ్యతలు అప్పగిం చింది. ప్రస్తుత ప్రభుత్వం.. గతంలో వీఆర్ఏ, వీఆర్వోలుగా పనిచేసిన అనుభవం ఉన్న వారికి జీపీవోలుగా అవకాశం ఇవ్వాలని నిర్ణయి ంచింది. ఈ మేరకు దరఖాస్తులు స్వీకరించారుగ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసే నాటికి.. వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేస్తూ ఉండేవారు. రెవెన్యూ వ్యవస్థ రద్దు చేయడంతో వారిని ఇతర శాఖలకు సర్దుబాటు చేశారు. వీరిలో. ఇంటర్ విద్యార్హతతో 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారు, డిగ్రీ విద్యార్హతతో నేరుగా జీపీవోల కోసం దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అధికారులు.. కొందరిని రాత పరీక్షకు అర్హులుగా నిర్ధరించారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి జూన్ 2నుంచి ఎంపిక చేసిన గ్రామాల్లో జీపీవోలుగా సేవలు అందించనున్నారు. రెవెన్యూ గ్రామానికి ఒకరి చొప్పున నియమించాల్సి ఉండగా.. పరీక్షలకు కొందరు మాత్రమే అర్హత సాధించారు. ఇందులో ఎంతమంది ఉత్తీర్ణత సాధిస్తారో వారిని నియమించి.. మిగిలిన వారి కోసం ప్రభుత్వ మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలున్నా యి. గ్రామస్థాయిలో అధికారులను నియమిస్తే.. పరిపాలన మెరుగుపడే అవకాశాలు ఉంటాయని భావించిన ప్రభుత్వం.. గ్రామ పాలన అధికారి వ్యవస్థను తెరపైకి తెచ్చింది. జీపీవోలతో గ్రామాల్లో రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భూమికి సంబంధించిన పట్టాలు, రికార్డుల నిర్వహణ, భూముల సరిహద్దుల వివాదాల పరిష్కరించేందుకు వీరు ఉన్నతాధికారులకు సహాయపడనున్నారు. భూ ఆక్రమణలతో పాటు అనధికార విక్రయాలపై చర్యలు తీసుకునేందుకు, ప్రభుత్వ భూముల రక్షణకు ఈ అధికారిక వ్యవస్థను పట్టాలు ఎక్కించడానికి రేవంత్ సర్కారు నిర్ణయం తీసుకుంది. జనవరిలోనే దరఖాస్తులు స్వీకరించామని.. రాత పరీక్ష నిర్వహించనున్నామని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. మిగిలిన పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది.

# ఏపీలో ఫేస్ పే టెక్నాలజీ...



విజయవాడ, మే 27: వేగంగా సేవలు అందించడానికి బ్యాంకులు ఎన్నో వ్యవస్థలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. అయినా క్షేత్రస్థాయిలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సరికొత్త ఆలోచన చేసింది. ఫేస్ పే యంత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. టెక్నాలజీ ఇంత పెరుగుతున్నా.. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు పొందడానికి ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. డబ్బులు తీసుకోవడానికి బ్యాంకుల్లో గంటల తరబడి నిలబడుతున్నారు. అప్పుడప్పుడు ప్రభుత్వ పథకాల నిధులు విడుదలైన సమయంలో రద్దీ విపరీతమైన ఉంటోంది. ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ఏపీ గ్రామీణ బ్యాంకు.. కీలక నిర్ణయం తీసుకుంది. ఫేస్ పే పేరుతో.. ఓ యంత్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఖాతాదారులు రెండు నిమిషాల్లోపే బ్యాంకు నుంచి డబ్బు తీసుకెళ్లవచ్చని అధికారులు చెబుతున్నారు. సాధారణంగా ఖాతాదారులు బ్యాంకుకు వెళ్లి విత్ డ్రా ఫామ్ నింపి, కౌంటరులో ఇచ్చాక డబ్బులు తీసుకునేందుకు సమయం పడుతోంది. చదువురాని వారైతే.. మరొకరితో ఫామ్ నింపించుకోవాల్సి వస్తోంది. అప్పుడప్పుడు రాసే వారు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను నివారించేందుకు ఫేస్ పే యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో ఖాతా ఉన్నవారు.. ఈ యంత్రం వద్ద నిల్చుంటే అందులోని కెమెరా ఆన్ అవుతుంది. అకౌంట్ నంబరు ఎంటర్ చేయాల్సిన పని లేదు. యంత్రం ఖాతాదారు ముఖాన్ని గుర్తించి వారి ఖాతాలో ఎంత సొమ్ము ఉందో చెబుతుంది. ఎంత కావాలో నమోదు చేయగానే.. వారి పేరుతో వోచర్ వస్తుంది. దీన్ని సరిచూశాక ఓకే అనే బటన్ నొక్కితే.. యంత్రం నుంచి ప్రింట్ వస్తుంది. దానిపై సంతకం లేదా వేలిముద్ర వేసి కౌంటర్‌లో ఇస్తే నగదు ఇస్తారు. ఫేస్ పే యంత్రాలను ప్రయోగాత్మకంగా ప్రస్తుతం పది శాఖల్లో ఏర్పాటు చేశామని.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. ఖాతాదారుల ఫొటో డేటా ఆధారంగా ఇవి పని చేసేలా సాంకేతిక బృందం రూపొందించిందని వివరించారు. భవిష్యత్తులో ఏటీఎం తరహాలో డబ్బులు తీసుకునేలా సాంకేతికత అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలు సులభంగా నగదు తీసుకోవచ్చు అని స్పష్టం చేశారు. దేశంలో కొన్ని బ్యాంకులు, సంస్థలు ఈ సాంకేతికతను ప్రవేశపెడుతున్నాయి. దీని ద్వారా కార్డులు లేదా ఫోన్ అవసరం లేకుండానే నగదు తీసుకోవచ్చు. ఇది వేగవంతమైనదని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇది సురక్షితమైనదని అంటున్నారు. ప్రత్యేకించి డేటా సురక్షితంగా ఉంటుందని.. మోసపూరిత ప్రయత్నాల ను నిరోధిస్తుందని వివరిస్తున్నారు. కళ్ల మధ్య దూరం, ముక్కు ఆకారం మొదలైనవి ఈ యంత్రం గుర్తిస్తుందని స్పష్టం చేస్తున్నారు.

## బీజేపీ కార్పొరేటర్ ఇంటి ముందు ధర్నా

మేడ్చల్: అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారంటూ రామంతాపూర్ ఇందిరా నగర్ లో రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్ రావు ఇంటి వద్ద బాలకృష్ణ నగర్ కాలనీ వాసులు నిరసనకు దిగారు. తమ కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ అభివృద్ధికోసం 72లక్షల రూపాయల పనులు సాక్షన్ అయితే ఆ పనులను స్థానిక బీజేపీ కార్పొరేటర్ అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ ఇంటి వద్ద ధర్నా చేసారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రామంతా పూర్ డివిజన్ లోని బాలకృష్ణ నగర్ కు డ్రైనేజీ లైన్ లేనందున స్థానిక కార్పొరేటర్ నుండి మొదలు సీఎం, పీఎం, రాష్ట్రపతి వరకు సమస్యను తీసుకెళ్ళమని, సమస్యను గుర్తించి 72లక్షల పనులు సాంక్షన్ అయ్యాయి. కానీ స్థానిక బీజేపీ కార్పొరేటర్ ఆ పనులను అడ్డుకుంటున్నారని అందుకే కార్పొరేటర్ ఇంటి వద్ద నిరసనకు దిగినట్లు వారు తెలిపారు. బీజేపీ యువ మోర్చా నేతలు కూడా బీజేపీ కార్పొరేటర్ ఇంటి ముందు ధర్నాకి దిగారు.. కార్పొరేటర్ గెలుపు కోసం కృషి చేసినందుకు మా అభివృద్ధి పనులను అడ్డుకుంటారా అంటూ ఆ కాలనీవాసులతో పాటు, యువమోర్చా బిజెపి నాయకుడు మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు..

## నాలుగు మృతదేహాలు లభ్యం..కొనసాగుతున్న గాలింపులు

అంబేద్కర్ కోనసీమ: ముమ్మిడివరం (మం) కమినిలంక వద్ద సోమవారం న్న గోదావరిలో గల్లంతైన 8 మంది యువకుల్లో మరో ముగ్గురి మృతదేహాలు లభ్యం అయ్యాయి. ఇప్పటివరకు నలుగురు మృతదేహాలు వెలికితీసారు. మంగళవారం ఉదయం రాజేష్, తర్వాత మహేష్ , క్రాంతి, పాల్ నలుగురి మృతదేహాలు లభ్యం అయ్యాయి. మిగిలిన నలుగురి కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, పోలీసులు, స్థానికులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

# మన్యంలో సిరులు కురిపిస్తున్న బిర్యానీ ఆకులు




విజయనగరం, మే 27: వ్యవసాయ దండగ అన్నమాట ఇటీవల ప్రతి నోటా వినిపిస్తుంది. దానికి కారణాలు లేకపోలేదు. సరైన నీటి వసతి లేకపోవడం, ప్రకృతి విపత్తులు, చీడపీడలు, మద్దతు ధర లేకపోవడం, సాగు ప్రోత్సాహం కరువు అవ్వడం వంటి కారణాలతో వ్యవసాయం అంటేనే ఒక రకమైన భావం ఏర్పడింది. రైతులు సైతం ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు ఎంచుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో సరికొత్త సాగు విధానంలో అడుగుపెట్టిన కొంతమంది రైతులు విజయవంతం అయ్యారు. సంప్రదాయ పంటలకు భిన్నంగా.. అధిక ఆదాయం ఇచ్చే పంటలను పండించి లక్షలు, కోట్లు ఆర్జించిన వారు ఉన్నారు. అటువంటి వారు మిగతా వారికి ఆదర్శంగా మారుతున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ఉత్తర్ దినాజ్ పూర్ జిల్లా లఖిపూర్ గ్రామానికి చెందిన సుకుమార్ బర్మన్ అనే యువరైతు వినూత్నంగా ఆలోచించాడు. 2007లో తొలిసారి బిరియాని ఆకు సాగు మొదలుపెట్టాడు. తనకున్న నాలుగు ఎకరాల్లో.. ఒక ఎకరాను బిరియాని ఆకు కోసం వదిలేశాడు. నాటిన మొక్కలు మూడేళ్ల తర్వాత చెట్లుగా ఎదిగాయి. వాటిని విక్రయిస్తే క్వింటా రూ. 2500 వరకు పలికింది. బియ్యం క్వింటా వెయ్యి రూపాయలు కూడా రాని రోజులు ఇవి. ఆ లాభంతో ఉబ్బితబ్బిబైన సుకుమార్ బర్మన్ ఇతర రైతులను అటువైపు ప్రోత్సహించాడు. దీంతో ఆ జిల్లా వ్యాప్తంగా బిర్యానీ ఆకు సాగు విస్తరించింది. ఎకరా పొలంతో మొదలుపెట్టిన సాగు.. ఎనిమిది వందల ఎకరాలకు చేరింది. 100 కోట్ల టన్నుల దాకా దిగుబడి వస్తోంది. చెట్లనుంచి దూసిన ఆకులను గ్రేడ్లను బట్టి విభజించి ఎండబెట్టే బాధ్యత మహిళదే. దీంతో మహిళలకు కూడా ఉపాధి దొరుకుతుంది. బిర్యానీ ఆకు సాగులో ప్రతి మూడేళ్లకు ఒకసారి రైతు 5 లక్షల వరకు లాభ పొందుతున్నాడు. రైతులంతా కలిసి దీన్ని సుమారు 400 కోట్ల పరిశ్రమగా మార్చారు అంటే.. ఏ స్థాయిలో మార్పు చేశారో అర్థం అవుతోంది. పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన గూడలు అధికంగా ఉండేవి. 15 ఏళ్లు వచ్చేసరికి బాలికలకు అక్కడ వివాహం చేసేవారు. బాలురు సైతం చిన్న చిన్న పనులకు బయటకు వెళ్లేవారు. అటువంటిది ఇప్పుడు ఆ గిరిజన గ్రామాల్లో బాల్యవివాహాలు తగ్గాయి. బాలికలతో పాటు బాలురు విశాఖతో పాటు విజయనగరంలో పాలిటెక్నిక్ డిప్లమోలలో చేరుతున్నారు. దానికి కారణం ప్రకృతి వ్యవసాయం. పార్వతీపురం మన్యం జిల్లాలోని ఓ 30 గిరిజన గూడల్లో ఆర్ట్స్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రకృతి వ్యవసాయంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించింది. పూర్తిగా మట్టిలోని సహజ పోషకాలను నమ్మి చేసేదే ఈ తరహా వ్యవసాయం. ఓ పంట కింద అంతర్ పంటలను వేస్తూ.. అవి పరస్పర పోషకాలుగా మారేలా చూస్తారు. ముఖ్యంగా ఫిబ్రవరి నుంచి ఆగస్టు దాకా ఖాళీగా ఉండే పంట పొలాల్లో వంగ, బీర, సొర తదితర కూరగాయల సాగు చేపడుతున్నారు. ఇక్కడ రైతులు ఎకరం పొలంలోనే ఏడాదికి 25 రకాల పంటలను వేస్తున్నారు. ఏటా ఎకరాకు మూడు లక్షల రూపాయల ఆదాయం వస్తుండడంతో తమ పిల్లలను చదువుకు ప్రోత్సహిస్తున్నారుఅంతరించిపోతున్న బార్లీ సాగును ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేశాడు సెతాన్ దుర్జేయ్ అనే యువకుడు. లద్దాక్ ప్రాంతంలో బార్లీ పంట విస్తారంగా పండేది. అయితే బార్లీ పంట సాగు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు లభించేది కాదు. దీంతో భారత సైనికుల దగ్గర బరువులు మోసే పోర్టర్ గా మారాడు. ఉత్తర భారత దేశంలో బార్లీ సూప్ లకు ఉండే డిమాండ్ చూసాడు. ఈ నేపథ్యంలో లద్దాక్ ప్రాంతంలో పండే బార్లీ ని.. ఎండు జున్నులకు వివిధ మూలికలను చేర్చి.. సూప్ మిక్స్ లను తయారుచేసి విక్రయించాడు. వాటికి మంచి ఆదరణ దక్కడంతో సియాచిన్ నేచురల్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేశాడు. స్టార్ టాప్ కంపెనీగా ప్రారంభమైన దాని ప్రస్థానం.. ప్రతి బార్లీ రైతు కుటుంబంలో వెలుగు నింపుతోంది. సాగు గిట్టుబాటు అవుతోంది.

# మహానాడులో రాయలసీమ రుచులు

కడప, మే 27,: డపలో మహానాడు ప్రారంభం అవుతుంది. మొత్తం మూడు రోజుల పాటు జరిగే మహానాడుకు కోం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపటి నుంచి మహానాడులో పాల్గొనేందుకు కడప కు కార్యకర్తలు రావడం ప్రారంభమవుతుంది. దీంతో మహానాడు ప్రాంగణం వద్ద, కడప జిల్లాలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఐదారుగురు ఎస్పీ స్థాయి అధికారులు మహానాడు పర్యవేక్షణ బాధ్యతను తీసుకున్నారు. మహానాడు మూడు రోజుల పాటు అంటే ఈ నెల 27వ తేదీన ప్రారంభమై29వ తేదీన ముగియనుంది. మూడు రోజుల పాటు కడప నుంచే పరిపాలన జరుగుతుంది. ముఖ్యమంత్రి నుంచి మంత్రివర్గం దాదాపు అక్కడే ఉండటంతో అక్కడి నుంచే పాలన అందించనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే పార్టీ నేతలు చేశారు. ఇక మహానాడు అంటే అందరికీ గుర్తుకు వచ్చేది భోజనాలు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమం అంటే భోజనం విషయంలో రాజీ ఉండదు. తృప్తిగా కార్యకర్తలకు భోజనాలు పెట్టే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే. అత్యంత పకడ్బందీగా భోజన ఏర్పాట్లు చేయడంలో మంచి అనుభవం ఉన్న పార్టీ కూడా అది. రాష్ట్రంలోని అన్ని రకాల రుచులను ఎక్కడ పెట్టినా వండి వడ్డించడం మహానాడులో ప్రతి ఏడాది జరిగేదే. అదే సమయంలో ఎక్కడ మహానాడు జరిగితే అక్కడ ఫేమస్ అయిన వంటకాలు మిగిలిన ప్రాంతాల నుంచి వచ్చిన వారికి అందించడం కూడా ఒక్క టీడీపీలోనే సాధ్యమవుతుంది. భోజన ఏర్పాట్లు కూడా పకడ్బందీగా చేస్తారు. కార్యకర్తలు, నేతలు, మంత్రులు, అధికారులు, పోలీసులు ఇలా విడివిడిగా వారికి కౌంటర్లతో పాటు వివిధ ప్రదేశాల్లో ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తారు కడప జిల్లాలో జరిగే మహానాడులోనూ అదరిపోయే వంటకాలు సిద్ధం చేస్తున్నారు. దాదాపు ఇరవై రెండు రకాల వంటకాలు సిద్ధమవుతున్నాయి. కడపలో ప్రసిద్ధి చెందిన వంటకాలతో పాటు ఇరవై రెండు రకాల మెనూను సిద్ధం చేసినట్లు తెలిసింది. రోజులకు వేలాది మందికి టిఫిన్లతో పాటు స్నాక్స్ రెండు పూట భోజన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. మూడు రకాల చెట్నీలు కారంపొడి మామూలే. కాఫీ, టీలు మామూలే. వచ్చిన కార్యకర్త నుంచి నేతలు, మంత్రులు వరకూ ఇక్కడే భోజనాలు చేయనుండటంతో వారికోసం ప్రత్యేకంగా తయారు చేయడానికి ఇప్పటికే వంట తయారు చేసేవాళ్లు కడపకు చేరుకున్నారు. వారికి ప్రత్యేకంగా రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించడంతో అక్కడే వంటకాలు ప్రారంభించనున్నారు. కూరగాయలు తరగడం దగ్గర నుంచి వంటలు సిద్ధమయ్యే వరకూ ఆ రెండు ఎకరాల్లోనే చేయాలని, వెజ్, నాన్ వెజ్ లకు ప్రత్యేకంగా నిపుణులైన వారిని రప్పించారు. కడపలో మహానాడులో బ్రేక్ ఫాస్ట్ కింద కడప ఎర్ర కారం దోసెలతో పాటు ఇడ్లీ, వడ, పొంగల్, పూరిలను సిద్ధం చేయనున్నారు. అలాగే భోజనాల్లోకి వెజిటేరియట్ లో గుత్తివంకాయ కూరతో పాటు దొండకాయ ఫ్రై, పప్పు, సాంబారు, రసం, గడ్డ పెరుగుతో వడ్డించనున్నారు. ఇక నాన్ వెజ్ లో మటన్ కర్రీ, రొయ్యల వేపుడు, చికెన్ వేపుడు, చేపల పులుసు వంటివి సిద్ధం చేస్తున్నారు. అయితే అన్నిజిల్లాలకుచెందిన వారు వస్తుండటంతో రాయలసీమ రుచులతో పాటు కోనసీమా, కోస్తాంధ్రకు సంబంధించిన ప్రత్యేక వంటకాలు కూడా సిద్ధం చేశారు. దీంతో పాటు తూర్పు గోదావరి జిల్లా నుంచి కాకినాడ కాజా, పూతరేకులు, కాళహస్తి పాలకోవా, బాదూషా, మాడగుల హల్వా వంటివి కూడా తెప్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని ప్రాంతాల పిండి వంటకాలతో పాటు అన్ని ప్రాంతాలకు చెందిన రుచులను మహానాడులో అందించనున్నారు.

# నవయుగ వైతాళికుడు సురవరం



## గోల్కొండ పత్రికతో దురాగతాలపై పోరాటం

## నేడు సురవరం జయంతి

హైదరాబాద్,మే27 : తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు వర్సిటీకి పెట్టడం ద్వారా ఆ మహనీయుడిని గుర్తించుకున్న వారం అయ్యాం. గతంలో సిఎం కెసిఆర్ సహా మంత్రులు తెలువర్సిటీకి పేరు పెడతామని ప్రకటించినా పదేళ్లుగా ఆ మహానుభావుడి గురించి చర్చించుకోలేదు. ఆయన పేరును యూనివర్సిటీకి పెడతామన్న వారు మళ్లీ మాట్లాడ లేదు. జయంతి సందర్భంగా దండలేసి చేతులు దులుపుకోవడంతోనే కాలం గడిచిపోయింది. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం ఆయన పేరును తెలుగు వర్ఇసటీకి పెట్టి ఆయనకు నివాళి అర్పించిందనే చెప్పాలి. సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28న మహబూబ్‌నగర్ జిల్లా ఇటిక్యాలపాడు గ్రామంలో జన్మించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపకుల్లో ఒకరైన ప్రతాపరెడ్డి తెలుగు లిపిలో ఆవశ్యక సంస్కరణల గురించి విశేష పరిశోధన చేశారు. సాహిత్యం, చరిత్ర, సంస్కృతి మూర్తీభవించిన మహోన్నతుడు ప్రతాపరెడ్డి. తెలంగాణలో సురవరం ప్రతాపరెడ్డి 'గోల్కొండ పత్రిక' స్థాపించి ఎనలేని సేవ చేశారు. ఆనాడు హైదరాబాదులో తెలుగు మాట్లాడే వారే అరుదు. అలాంటి రోజుల్లో ధైర్యంగా తెలుగు పత్రిక స్థాపించి దాని సంపాదకుడిగా బాధ్యతలు నిర్వహించి పత్రికను క్రమం తప్పకుండా వెలువరిస్తూ ఇతోధిక సేవ చేశారు. తన శక్తినంతా ధారపోసి గోల్కొండ పత్రికను నడిపి, తెలంగాణ వాసుల్ని జాగృతం చేసిన మహానుభావుడాయన. తెలంగాణలో కవులులేరు అనే అపప్రథ పోగొట్టడానికి 354 మంది తెలంగాణ కవుల కవితలు, పద్యాలతో 'గోల్కొండ కవుల సంచిక'ను ఆయన వెలువరించారు. ఇది తెలుగు కవితా సంకలనాలలో మణిదీపంగా వెలుగొందు తోంది. తెలంగాణ కవులకు అది ఒక శంఖారావం అయింది. గ్రంథాలయోద్యమ రథసారథుల్లో ప్రతాపరెడ్డి ముఖ్యులు. ఎన్నో సారస్వత విద్యా సంస్థలను నిర్వహించారు. వాల్మీకి రామాయణాన్ని విపులంగా పరిశీలించి ప్రాచ్య, పాశ్చాత్య దృక్పథంతో ఎన్నో చారిత్రక సాంస్కృతిక అంశాలను వివరిస్తూ 'రామాయణ విశేషాలు' అన్న గ్రంథాన్ని రచించారు. అలాగే హిందువుల పండుగలు, వాటి పుట్టుపూర్వోత్తరాలు, చారిత్రక సాంఘిక ప్రాముఖ్యం, ఆచార వ్యవహారాలు, పండుగలలోని పరమార్థం తెలుపుతూ రాసిన పుస్తకం 'హిందువుల పండుగలు' విశేషాదరణ పొందింది. సురవరం ప్రతాపరెడ్డి పేరు చెప్పగానే ప్రతి తెలుగువాడికీ గుర్తుకొచ్చే పుస్తకం 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'. ఇది ఆయన అంతిమ రచన. అత్యంత ప్రశస్తమైన రచన. వేయి సంవత్సరాల సాహిత్య సంపద ఆధారంగా తెలుగు ప్రజల చరిత్రను స్ఫూర్తిదాయకంగా ఆయన వివరించారు. తెలంగాణకు, తెలుగుకు ఎంతో సేవ చేసిన సురవరం ప్రతాపరెడ్డి 1953 ఆగస్టు 25న కీర్తిశేషుడు అయ్యారు. ఆయన సేవలను స్మరించుకుంటున్నా నేటికీ గుర్తుంచుకునే కార్యక్రమం చేపట్టలేదు. తెలంగాణ ఏర్పడ్డ పదేళ్ల తరవాత తెలుగు విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టి స్మరించుకోవడం స్వాగతించాల్సిన విషయం. తెలుగసాహిత్య చరిత్రలో ఆయనదో పుట ఉంటుందనడంలో సందేహం లేదు.

# 'స్థూల విలువ'లో కనిపించని వ్యవసాయం



అమరావతి : కీలక మూడు రంగాల్లో గణించే ఆదాయంలో వ్యవసాయశాఖ ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. సేవా రంగం, పారిశ్రామిక రంగం, వ్యవసార రంగాల్లో ప్రతియేటా స్థూల విలువను గణిస్తారు. ప్రధానంగా వ్యవసాయ రంగంలో వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, పశు సంపద, అటవీ రంగాల ద్వారా వచ్చే మొత్తాన్ని వ్యవసాయ సెక్టార్‌లో జివిఎ (గ్రాస్ వాల్యూ ఎడిషన్)గా పరిగణిస్తారు. అయితే ఈ ఐదు రంగాల్లో వ్యవసాయ జివిఎ అతి తక్కువగా నమోదవుతోంది. కేవలం ఉద్యానవన, మత్స్య, పాడి పరిశ్రమ రంగాల ఆదాయం వల్లనే మొత్తం వ్యవసాయ సెక్టార్ ఉనికి చాటుకుంటోందని తెలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం జివిఎను 4,48,382 కోట్లుగా తేల్చగా అందులో ఒవ్యవసాయం ద్వారా కేవలం 46,545 కోట్లు వచ్చింది. ఉద్యానవన, పాడి, మత్స్య విభాగాలతో పోల్చిచూస్తే ఇది చాలా తక్కువగా కనిపిస్తోంది. ఒకవైపు వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నట్లు దశాబ్దాలుగా ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ,

## పంటలపై ఆదాయం నామమాత్రమే

జివిఏలో మాత్రం వ్యవసాయం తేలిపోతున్నట్లే కనిపిస్తోంది. పాడిపరిశ్రమకు సంబబంధించిన విభాగంలో 1.54 లక్షల కోట్లు జివిఎగా తేల్చగా, ఉద్యానవన విభాగంలో 1.26 లక్షల కోట్లు, మత్స్య, ఆక్వా విభాగంలో 1.12 లక్షల కోట్లు జివిఎగా ఖరారు చేశారు. వ్యవసాయ విభాగంలో వరి ద్వారానే అత్యధికంగా 46.5 శాతం జివిఎ ఖరారుకాగా, పొగాకు ద్వారా మరో 14.2 శాతం వచ్చింది. మిగిలిన తొమ్మిది పంట విభాగాల్లో ఐదు శాతంకన్నా తక్కువగానే జివిఎ రికార్డవడం విశేషం. ఉద్యాన వన విభాగంలో ఎక్కువగా మిరప, అరటి, మామిడి పంటల ద్వారాజివిఎ నమోదు కాగా, పాడి పరిశ్రమ విభాగంలో పాలు ద్వారా 46.57 శాతం,మాంసం ద్వారా 43.19 శాతం, గుడ్లు ద్వారా 6.72 శాతం జివిఎ నమోదైంది. ఇక మరో కీలకమైన మత్స్య, ఆక్వా విభాగంలో నమోదైన మొత్తం జివిఎలో ఇన్‌ల్యాండ్ ఫిష్ విభాగంలోనే 38 శాతం వరకు జివిఎ రికార్డవగా, బ్యాక్‌వాటర్ రొయ్యలు, ఫ్రెష్ వాటర్ రొయ్యల విభాగాల్లో వరుసగా 27, 26.5 శాతంగా జివిఎ నమోదవుకావడం విశేషం. చివరిగా అటవీ ఉత్పత్తుల విభాగంలో మైదాన ప్రారత వృక్షాల ద్వారా 58 శాతం వరకు జివిఎ నమోదుకావడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ భూములు తగ్గిపోయి, నిర్మాణ రంగం, లేఅవుట్లవైపు పయనిస్తుండడం, భారీగా పెరుగుతున్న పట్టణీకరణ కారణంగా వ్యవసాయం తగ్గుతున్నట్లు భావిస్తున్నారు. ఇదే కారణంగా వ్యవసాయంపై జివిఎ కూడా తగ్గుతోందని అధికారులు అంటున్నారు.

# కట్టరాంపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ



కరీంనగర్ మే 27: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పిఓఎంసి హెచ్ డాక్టర్ సన జవేరియాతో కలిసి కట్టరాంపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రం, పద్మనగర్ బస్తి దవఖానాలను సందర్శించారు. ఆయా ఆరోగ్య కేంద్రాలలోని హాజరు పట్టిక, అవుట్ పేషెంట్ విభాగం, లేబరేటరీ, ఫార్మసీ స్టోర్స్ లోని మందుల నిల్వలను రికార్డులను పరిశీలించారు. 13 సంవత్సరముల పైబడిన మహిళలందరికీ ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపులలో 100% స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. షుగర్ వ్యాధి అధిక రక్తపోటు వ్యాధి నిర్ధారణ అయిన వారందరికీ ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభించే మందులను వాడేటట్లు ప్రోత్సహించాలన్నారు. కట్టరాంపూర్ లోని ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపుకు వచ్చిన మహిళలతో అందుతున్న ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కట్టరాంపూర్ పట్టణానికి కేంద్ర సిబ్బందితో సమావేశం నిర్వహించిరానున్న వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి చర్చించారు. మే 28 తేదీన జరుగు అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవం గురించి మాట్లాడుతూ కౌమారదశ బాలికలకు రుతుస్రావ పరిశుభ్రత గురించి అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓఎంసిహెచ్ డాక్టర్ సనజవేరియా కట్టరంపూర్ వైద్యాధికారి డాక్టర్ నవ్య, పద్మ నగర్ బస్తీ దావఖాన వైద్యాధికారి డాక్టర్ రాజకుమార్, ఆయా ఆరోగ్యకేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ తొలి 'ఏఐ డాక్టర్'

**ప్రపంచంలోనే తొలిసారిగా సౌదీ అరేబియాలో ప్రారంభం**

**చైనాకు చెందిన వైద్య పరిజ్ఞాన సంస్థ సైన్సీ ఏఐతో భాగస్వామ్యం**

**అల్‌మూసా హెల్త్ గ్రూప్ ప్రయోగాత్మకంగా అందుబాటులోకి**



జెద్దా: కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రోగులను పరీక్షించే క్లినిక్.. ప్రపంచంలోనే తొలిసారిగా సౌదీ అరేబియాలో ప్రారంభమైంది. చైనాకు చెందిన వైద్య పరిజ్ఞాన సంస్థ సైన్సీ ఏఐతో భాగస్వామ్యం ద్వారా అల్‌మూసా హెల్త్ గ్రూప్ ప్రయోగాత్మకంగా దీన్ని అందుబాటులోకి తెచ్చింది. సౌదీలోని అల్ అహ్సా ప్రావిన్స్‌లో ఇది ఏర్పాటైంది. రోగులతో తొలుత సంభాషించి, వ్యాధి నిర్ధారణ, చికిత్స చేసే బాధ్యత నుంచి వైద్యులను తప్పించడం దీని ఉద్దేశం. "ఈ ఏఐ క్లినిక్ వినూత్న వైద్య సేవా వ్యవస్థ. ఇందులో ఏఐ వ్యవస్థ స్వతంత్రంగా.. వివరాల సేకరణ నుంచి మందులు సూచించడం వరకూ పలు సేవలు అందిస్తుంది. అయితే ముందు జాగ్రత్త చర్యగా వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతుంది. వారు వ్యాధి నిర్ధారణ, చికిత్స ఫలితాలను సమీక్షిస్తారు" అని సైన్సీ సంస్థ పేర్కొంది.పనిచేసేదిలా!: ఏఐ వైద్య వ్యవస్థకు 'డాక్టర్ హువా' అని పేరుపెట్టారు. క్లినిక్‌కు వచ్చాక.. ఒక ట్యాబ్ సాయంతో ఏఐకి తమ వ్యాధి లక్షణాలను రోగి వివరించాలి. వెంటనే అది మరిన్ని ప్రశ్నలు సంధిస్తుంది. మానవ సహాయకుల సాయంతో సేకరించిన డేటాను, చిత్రాలను విశ్లేషిస్తుంది. ఈ ప్రక్రియ పూర్తికాగానే డాక్టర్ హువా ఒక చికిత్స ప్రణాళికను అందిస్తుంది. దీన్ని వైద్యుడు కూలంకషంగా సమీక్షించి, సంతకం చేస్తారు. అయితే ఏఐ పరిశీలించలేని అత్యవసర కేసుల కోసం వైద్యులు అందుబాటులో ఉంటారు. ప్రస్తుతం ఈ ఏఐ డాక్టర్ ద్వారా ఉబ్బసం సహా దాదాపు 30 రకాల శ్వాసకోశ రుగ్మతలకు సంబంధించిన కన్సల్టేషన్ సేవలను అందిస్తున్నారు. వైద్యుల డేటాబేస్‌ను విస్తరించి, 50 శ్వాస, జీర్ణకోశ, చర్మ సంబంధ వ్యాధులకు ఈ సేవలను అందించాలని భావిస్తున్నట్లు సైన్సీ ఏఐ తెలిపింది.

# నియోజకవర్గంలో మీమంత్రి అభివృద్ధి ఎంత..?

## బీజేవైయం నాయకుల డిమాండ్..



జమ్మికుంట మే 27: బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్, బీజేవైఎం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు రాచపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ.. జమ్మికుంట రైల్వే స్టేషన్ యొక్క అభివృద్ధికి ఆధునీకరణకు సంబంధించిన ప్రతిపాదన రైల్వే మంత్రి కి పంపినట్లు 22 మే,,రోజున స్వయంగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్న ప్రకటించింది మన అందరికీ తెలిసిందే, కానీ జమ్మికుంట కాంగ్రెస్ యువజన నాయకులు అవగాహన లేకుండా కేంద్ర మంత్రి చిత్రపటానికి వినతి పత్రం ఇచ్చినట్లు కేవలం మీడియాలో తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇలాంటి చిల్లర పనులు చేస్తున్నారని దీన్ని ఒక హాస్యాస్పద చర్యగా భావిస్తున్నాం అని విమర్శించారు, వరంగల్ నుంచి వయా హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ నేషనల్ హైవే రోడ్ ను బండి సంజయ్ అన్న తీసుకువచ్చింది కాంగ్రెస్ నాయకులకు కనపడటం లేదా ? ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని ప్రసాదం స్కీంలో భాగంగా అభివృద్ధి చేసే బాధ్యత పూర్తిగా నాది అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్న తెలుపడం జరిగిందని, హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీకి సిసి రోడ్, డ్రైనేజీ, సానిటేషన్ కి నిధులు కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుంది, ఇవ్వన్నీ నిజం కాదా? అని ప్రశ్నించారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా ఒక్క ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వలేదని,15000 రైతుబంధు ,విద్యార్థినులకు స్కూటీ ,మహిళలకు 2500 రూపాయలు ఇవ్వలేదని, రెండు వేల ఫించన్ నాలుగు వేలకు పెంచలేదని కనీసం ఒక కొత్త ఫించన్ కూడా ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఉనికి కోసం చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు మొదటిసారి ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి పదవిలో ఉన్న ప్రస్తుత జిల్లా మంత్రి ఏం అభివృద్ధి చేశారో ,గెలిచి మంత్రి పదవి వచ్చిన తర్వాత ఇంతవరకు నియోజకవర్గానికి ఎందుకు రాలేదో దీనికి యువజన కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిరియాల విజయ్, శ్రీవర్తి అఖిల్, పసునుటి శివ నాగరాజు, శ్రీవర్తి ప్రవీణ్, గణేష్, శ్రీనివాస కార్తీక్, శివ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు...


# ప్రజా సమస్యల నిర్లక్ష్యానికి కారుకు లెవలో ప్రజలు ఆలోచించాలి


**పరిష్కారానికి నోచుకోనీ మోరిలు, రోడ్లు**



కరీంనగర్ మే 27: గత 25 సంవత్సరాలుగా పరిష్కరించబడటం లేదు. ఇక్కడ ప్రజా ప్రతినిధులుగా గెలిచిన వాళ్ల కుటుంబాలు బాగుపడ్డాయి కానీ రేకుర్తిలో ప్రజా మోరీల సమస్యలు రోడ్ల సమస్యలు గ్రామపంచాయతీ నుండి అంటే 2000 సంవత్సరం నుండి 2025 మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ల పదవి కాలం అయిపోయిన రేకుర్తిలో ఈ మోరి రోడ్ల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఈ ప్రజా సమస్య నిర్లక్ష్యానికి కారుకు లెవలో ప్రజల ఆలోచించాలి. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి నూతన మోరి నిర్మాణం చేసే విధంగా బడ్జెట్ కేటాయించి దీర్ఘకాలికంగా ఉన్నటువంటి ఈ డ్రైనేజీ సమస్యను తీర్చి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం మారుతి సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి అధికారులకు తెలియజేస్తున్నాను.

# మెదడులో అసాధారణ పరిస్థితులు..





నిద్రలేమి, ఆందోళన, డిప్రెషన్ మధ్య బలమైన సంబంధం ఉందని నెదర్లాండ్స్ ఇనిస్టిట్యూట్ ఫర్ న్యూరోసైన్స్ నిర్వహించిన తాజా పరిశోధన చెబుతోంది. మెదడు కణజాల నిర్మాణం, దాని భాగాల అనుసంధానం లాంటి అనేక అసాధారణ అంశాలు ఈ పరిశోధనలో వెల్లడయ్యాయి. మూడు సమస్యల్లోనూ సెరిబ్రల్ కార్టెక్స్ ఉపరితల వైశాల్యం, చిన్న మెదడు (థాలమిక్) పరిమాణం తగ్గటం, మెదడుతో అనుసంధానమైన ప్రాంతాల మధ్య బలహీనమైన బంధాలు ఏర్పడటం తదితర విషయాలను పరిశోధకులు గుర్తించారు. వాటి గురించిన వివరాల్లోకి వెళితే.. నిద్రలేమి, నిరాశ, ఆందోళన అనేవి అత్యంత సాధారణ మానసిక రుగ్మతలు. అలా కనిపిస్తాయే కానీ ఒకదానిపై మరొకదాని ప్రభావం గణనీయంగా ఉందని పరిశోధకుల బృందం అంటోంది. అంతేకాదు ప్రతి రుగ్మతకు ప్రత్యేకమైన అసాధారణతలు ఉన్నాయి. వీటి మధ్య సారూప్యతలు, తేడాల గురించి వివరణాత్మకమైన నివేదికను బృందం విడుదల చేసింది. వీటికి చికిత్సలు అందించినా వాటి ప్రభావం కొంతవరకు మాత్రమే ఉంటుంది. చాలా మందికి తగ్గినట్లే ఉంటుంది.. కానీ కొన్ని సందర్భాల్లో మరల తిరగబెడుతుంది. అంతేకాదు ఈ మూడు ఒకదాని వెంట ఒకటి అన్నట్టుగా ఒకేసారి సంభవిస్తున్నాయి. అందుకే కొత్త చికిత్సల కోసం అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ సమస్యలు ప్రపంచవ్యాప్తమయ్యాయి.

సారూప్యతలు.. తేడాలు..: 'మా ప్రయోగశాలలో నిద్రలేమి, ఆందోళన, నిరాశల మధ్య సారూప్యతలు, వ్యత్యాసాలను మేము అన్వేషిస్తాం. అందరూ దీనిని విడివిడిగా, వేరే కోణం నుండి చూస్తారు. కొందరు ప్రధానంగా జన్యు శాస్త్రానికి సంబంధించినదిగా భావిస్తారు. అయితే ఈ అధ్యయనంలో మేము మెదడు స్కాన్లను పరిశీలించాము. రుగ్మతల మధ్య వున్న అంశాలు, ప్రత్యేకతలు విశ్లేషించాము' అంటారు ఎల్లెకే టిస్సింక్. మెదడు కణజాల నిర్మాణం, దాని భాగాల అనుసంధానం లాంటి అనేక విభిన్న అంశాలను పరిశోధించింది ఈ బృందం. మూడు సమస్యలలో సెరిబ్రల్ కార్టెక్స్ ఉపరితల వైశాల్యం, చిన్న మెదడు (థాలమిక్) పరిమాణం తగ్గటం, మెదడుతో అనుసంధానమైన ప్రాంతాల మధ్య బలహీనమైన బంధాలు ఏర్పడటం పరిశోధకుల బృందం గుర్తించింది. నిద్రలేమికి మెదడు భాగం పరిమాణం తగ్గటం, నిరాశకు మాట్లాడే తీరులో తీవ్రత, భావోద్వేగాలు కనిపించటం, వీటితో సంబంధం ఉన్న మెదడు ప్రాంతాలలో సెరిబ్రల్ కార్టెక్స్ సన్నగా ఉండటం వంటి సారూప్యతలు, ప్రత్యేకతలు పరిశోధనలో స్పష్టమవుతున్నాయి.

ఈ మార్పుల వలన డోపమైన్, గ్లుటామేట్, హిస్టామిన్ హార్మోన్ల కమ్యూనికేషన్‌లో, పనితీరులో కీలకపాత్ర పోషించే ప్రాంతాలను అధ్యయనం చేశారు. వాటి మధ్య భావోద్వేగాలు, భయం, దూకుడు, జ్ఞాపకశక్తికి సంబంధించిన పరిస్థితులు అసాధారణంగా ఉన్నాయి. నిర్ణయాత్మక ఆలోచనలు తీసుకునేందుకు తోడ్పడే అమిగ్దాలా (మెదడు మధ్యలో బాదం పప్పు ఆకారంలో ఉండే చిన్నభాగం) బలహీనపడి క్రియాత్మక చర్యల్లో ప్రేరణ ఇవ్వలేకపోతుంది. నిర్వహణా చర్యల్లో అలసత్వం స్పష్టంగా కనబడుతోంది.

లక్షణాలిలా ఉంటాయి..: ఈ రుగ్మతలకు గురైనవారిలో కనిపించే లక్షణాలిలా ఉంటాయి. రాత్రివేళ నిద్రపట్టదు. నిద్ర మధ్యలో మెలకువ వస్తే మళ్లీ నిద్రపట్టదు. ఉదయానికి ముందే మెలకువ వచ్చేస్తుంది. పగటి సమయంలో అలసట, నీరసం, చిన్న విషయాలకే కోపం వస్తుంది. ఏకాగ్రత లోపించడం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడంతో ఒకే పనిపై పదేపదే ఆలోచించడం.. ఆత్మన్యూనతకు గురయ్యే పరిస్థితులు ఎదుర వుతాయి. చిరాకు, నిరాశ, ఆందోళన మనిషిని ఏకాకిని చేస్తాయి.

చికిత్సా విధానంలో ఈ సమస్యలు మెదడులోని వేరు వేరు ప్రాంతాల్లో కనిపించినా, అవన్నీ ఒకే సర్క్యూట్‌లోని (అమిగ్డాలా, హిప్పోకాంపస్, మీడియల్ ప్రిఫ్రంటల్ కార్టెక్స్ సర్క్యూట్) భాగాలు. ఈ అధ్యయనంలో సీమన్ డి లాంగే, ఎల్లెకే టిస్సింక్, యూస్ వాన్ సోమెరెన్, వ్రిజే యూనివర్సిటీ ఆమ్స్టర్డామ్ బృందం (యుకె) 25,000 మంది మెదడు స్కాన్లను పరిశోధించింది.

పరిశోధనాత్మకం..: ఆందోళన, నిరాశలను కలిపి వాటిపై చాలా పరిశోధనలు జరిగాయి. కానీ నిద్రలేమిని ఇప్పటివరకు విడిగానే పరిగణించటం జరిగింది. ఈ పరిశోధన ప్రత్యేకత మూడు రుగ్మతలనూ ఒకేసారి పరిశోధించటం. ఇంత పెద్దస్థాయిలో పరిశోధించడం ఇదే మొదటిసారి. డి కోమోర్బిడిటీ (ప్రాథమిక రోగ నిర్ధారణలో రెండు, అంతకంటే ఎక్కువ అనారోగ్య పరిస్థితులు కనిపించటం) చాలా ఎక్కువగా ఉంది. ఈ రుగ్మతలు వివిధ దశలలో రావచ్చు.. లేదా ఒకేసారీ సంభవించవచ్చు. వీటిని నియంత్రించాలంటే క్రమబద్ధమైన జీవనశైలిని అలవరుచుకోవటం తప్పనిసరి అని వివరిస్తుంది ఈ బృందం.

ఇలా ఉందాం..: జీవనశైలిలో మార్పులు, ఒత్తిడిని తగ్గించుకోవడం, ఆరోగ్యకరమైన అలవాట్లు, అవసరమనిపించిన వెంటనే వైద్యుల సాయం తీసుకోవడం ద్వారా.. నిద్రలేమి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యల నుంచి బయట పడవచ్చునని బృందం పేర్కొన్నది.

# నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**41 డివిజన్లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**

**రామగుండం శాసనసభ్యులు ఎం రాజ్ రాజ్ ఠాకూర్**



రామగుండం: నిరంతర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ 41 డివిజన్‌లోని గాంధీ నగర్ లో ఎస్ డి ఎఫ్ స్పెషల్ ఫండ్ ఐదు లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిధులతో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో గోదావరిఖని పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మీర్జా ఫజల్ బేగ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి, ముస్తఫా, గట్ల రమేష్, కొలిపాక సుజాత, ఉమారాణి, శివ,విజయ్, కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల దశ తదితరులు ఉన్నారు ఉన్నారు.



# ఇక మంచిర్యాల పరుగులు..

మంచిర్యాల, మే 27, : తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న హైదరాబాద్–కరీంనగర్–రామగుండం రహదారి (హెచ్‌కేఆర్ రోడ్డు), లేదా రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా కొత్త గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నూతన రహదారికి సంబంధించి మూడు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో ఒక ప్రతిపాదనకు సూత్రప్రాయ ఆమోదం లభించింది.ప్రస్తుతం హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న 207 కిలోమీటర్ల నాలుగు వరుసల రాజీవ్ రహదారి ప్రైవేటు కాంట్రాక్టర్ ఆధీనంలో ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2010లో పీపీపీ (పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో ఈ రోడ్డు నిర్మాణం, నిర్వహణ కోసం ఒక సంస్థకు 25 ఏళ్ల కాలానికి (2036 ఫిబ్రవరి 14 వరకు) అప్పగించారు. ఈ సంస్థ టోల్ వసూలు, రోడ్డు నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుంది. అయితే.. కాలక్రమేణా వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడంతో.. ఈ రోడ్డుపై ట్రాఫిక్ సమస్య అధికమైంది.ముఖ్యంగా జూబ్లీ బస్ స్టాండ్ నుంచి శామీర్‌పేట వరకు.. ఆ తర్వాత మంచిర్యాల వరకు ప్రయాణం కష్టతరంగా మారింది. అంతేకాకుండా.. ఈ రోడ్డులో ఉన్న మలుపుల కారణంగా ప్రమాదాలు కూడా ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత రోడ్డుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది. ఎన్‌హెచ్‌ఏఐ, ఆర్‌అండ్‌బీ అధికారులు మూడు ప్రతిపాదనలను ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో వివరించారు. ఈ ప్రతిపాదనల్లో మూడో ప్రతిపాదనకు సీఎం సూత్రప్రాయ ఆమోదం తెలిపారు.మొదటి ప్రతిపాదనల్లో.. ప్రస్తుత రోడ్డుకు ఎడమవైపున 188 కిలోమీటర్ల దూరంతో ఉండే ఈ మార్గం శామీర్‌పేట నుంచి మొదలై తుర్కపల్లి, వర్గల్, దుబ్బాక, హరిదాసనగర్, కోనాయిపల్లి, దాతోజీపేట, అంతర్గాం మీదుగా మంచిర్యాల దగ్గరున్న ఎన్‌హెచ్–63కి అనుసంధానమవుతుంది. ఈ మార్గంలో శామీర్‌పేట చెరువు, అప్పర్ మానేరు డ్యామ్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుల పరిధిలో నిర్మాణం చేపట్టాల్సి ఉన్నందున నిర్మాణ వ్యయం రూ. 4,700 కోట్లు అవుతుందని అంచనా.ప్రతిపాదనల్లో.. ఇది శామీర్‌పేట నుంచే ప్రారంభమై నారాయణపూర్, ఎర్రవల్లి, తిమ్మాపూర్, కొమురవెల్లి, అంకుశాపూర్, నగునూర్, బస్వాపూర్, నవాబ్‌పేట, చిగురుమామిడి, తడికాల, మానేరు రివర్ క్రాసింగ్, కొలనూర్, వెన్నంపల్లి, ఏదులాపురం, లక్కారం నుంచి పుట్టపాక, కిస్టాపూర్, శ్రీరాంపూర్ మీదుగా మంచిర్యాల దగ్గరున్న ఎన్‌హెచ్–63కి కలుపుతారు. గ్రీన్‌ఫీల్డ్ విధానంలో 160 కి.మీ., జాతీయ రహదారుల అనుసంధానంగా మరో 46 కి.మీ. నిర్మాణం ఉంటుంది. ఈ మార్గంలో కొంతమేర అటవీ భూమి కావాల్సి ఉండగా, నిర్మాణానికి రూ. 4,000 కోట్లు అవసరమని పేర్కొన్నారు.మూడో ప్రతిపాదనలో.. ఈ మార్గం శామీర్‌పేట నుంచి మొదలై నారాయణపూర్, కొమురవెల్లి దగ్గర ఎన్‌హెచ్–365బీ వరకు ఆప్షన్–2లో ఉన్న విధంగానే ఉంటుంది. ఆ తర్వాత చేర్యాల దగ్గరి నుంచి భైరాన్‌పల్లి, కన్నారం, ముల్కనూర్, ఎల్కతుర్తి, కమలాపూర్, మర్రిపల్లిగూడెం, టేకుమట్ల.. ఆ తర్వాత మానేరు డ్యామ్ క్రాస్ అయి ముత్తారం, పుట్టపాక, కిస్టాపూర్, శ్రీరాంపూర్ మీదుగా మంచిర్యాలకు దగ్గర్లోని ఎన్‌హెచ్–63కి కలుపుతారు.దీని నిర్మాణానికి రూ. 3,000 కోట్ల నిధులు కావాల్సి ఉంటుందని అంచనా. ఈ మూడు ఆప్షన్లలో ఇదే ఉత్తమంగా ఉందని అధికారులు పేర్కొనడంతో సీఎం దీనికి సూత్రప్రాయ ఆమోదం తెలిపారు. మంచిర్యాల వరకు నిర్మించబోయే ఈ రోడ్డును భవిష్యత్తులో నాగ్‌పూర్ నుంచి విజయవాడ వరకు పలు భాగాలుగా నిర్మితమవుతున్న జాతీయ రహదారికి అనుసంధానం చేయనున్నారు. ఇది తెలంగాణతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య రవాణాను మెరుగుపరుస్తుంది..

## 20 కోట్ల అప్పు తీర్చలేక.. కారులో 7 మంది బలవన్మరణం!



పంచుకుల: హర్యానాలోని పంచకులలో ఏడు మంది విషం తాగి కారులో బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. ప్రవీణ్ మిట్టల్ అనే వ్యక్తికి చెందిన కుటుంబం ప్రాణాలు(%ఖీఖఎఅశ్రీఎ ాబఱఅషఱఅవ%) కోల్పోయింది. అయితే ఆ ఫ్యామిలీ సుమారు 20 కోట్ల అప్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రవీణ్ మిట్టల్‌తో పాటు ఆయన భార్య, పేరెంట్స్, ముగ్గురు పిల్లలు కారులో సామూహిక ఆత్మహత్యకు పాల్పడ్డారు. సూసైడ్ నోట్ రాసి వదిలినట్లు గుర్తించారు. అంత్యక్రియలను సందీప్ అగర్వాల్ నిర్వహించాలని కోరుతూ ఆ నోట్‌లో తెలిపారు. అయిదు రోజుల క్రితం ఆ వ్యక్తితో ప్రవీణ్ మిట్టల్ ఫోన్‌లో మాట్లాడినట్లు తేల్చారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రవీణ్ మిట్టల్ కొన్నేళ్ల క్రితం హిమాచల్ ప్రదేశ్‌లోని బడ్డిలో చెత్త ఫ్యాక్టరీ పెట్టాడు. రుణం తీర్చని కారణంగా ఆ షాపును బ్యాంకు వాళ్లు కొన్నాళ్లకు సీజ్ చేశారు. తీవ్రమైన అప్పుల్లోకి వెళ్లిన మిట్టల్.. పంచకుల నుంచి డెహ్రాడూన్‌కు వెళ్లాడు. ఆరేళ్ల పాటు కుటుంబానికి దూరంగా ఉన్నాడు. ఇంటి నుంచి వెళ్లిపోయిన టైంలో మిట్టల్‌కు 20 కోట్ల అప్పు ఉన్నట్లు సందీప్ అగర్వాల్ చెప్పాడు. కొన్నాళ్లు పంజాబ్‌లోని ఖరార్‌కు మకాం మార్చాడు. ఆ తర్వాత హర్యానాలోని పింజోర్‌కు వెళ్లాడు. నెల క్రితమే అతను పంచకులకు మళ్లీ వచ్చినట్లు తెలుస్తోంది. మిట్టల్ సొంత పట్టణం హిసార్‌లోని బర్వాలా. కొన్నాళ్ల నుంచి పంచకులలోని సాకేత్రి ప్రాంతంలో ట్యాక్సీ డ్రైవర్‌గా చేస్తున్నాడు. అతని వద్ద ఉన్న రెండు ఫ్లాట్లు, వాహనాలను ఇటీవల బ్యాంక్ సీజ్ చేసింది. డెహ్రాడూల్‌లో ఉంటున్నమిట్టల్ ఫ్యామిలీ..సోమవారం భగేశ్వ ర్ ధామ్ ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్లారు. ఆ ఈవెంట్‌కు హాజరై ఇంటికి వస్తున్న సమయంలో

# అహంకారం ప్రదర్శిస్తే మేలు జరగదు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంజన్ రెడ్డి ఫైర్



హైదరాబాద్ : మనం తీసుకున్న చర్యలు భవిష్యత్ తరాలు ప్రశంసించాలి.. మేము అధికారంలో ఉన్నాం కాబట్టి నీకు సంబంధం లేదు.. మా ఇష్టం అన్న విధంగా వ్యవహరించి అహంకారం ప్రదర్శిస్తే సమాజానికి మేలు జరగదు అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఎన్‌కౌంటర్ ఎందుకు జరగలేదు..? ఎందుకు నక్సలిజం విస్తరించలేదు..? రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశంగా భావించి ప్రజల అవసరాలను తీర్చడం ద్వారా పరిష్కారం చూయించాం.. ఇది దేశవ్యాపితంగా ఇది అమలు కావాలని కోరుకుంటున్నాం. ప్రపంచవ్యాపితంగా ప్రజాస్వామ్యం ఉన్న దేశాలలో పోటీ పడి ఆర్థిక సంపదను పెంచుకుని, ప్రజల పాత్రను, ప్రజల ఆస్తులను పెంచిన దేశాలు ఆర్థికమాంద్యాలను తట్టుకుని నిలబడుతున్నాయి.. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి అని నిరంజన్ రెడ్డి సూచించారు.కేసీఆర్ ఆర్టీసీ ప్రైవేటీకరణకు, సింగరేణి ప్రైవేటీకరణకు ఒప్పుకోలేదు.. భారీ ఎత్తిపోతల పథకాలకు అవసరమైన పంప్‌ల తయారీ అవకాశం ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీహెచ్‌ఈఎల్ సంస్థకు మాత్రమే అప్పగించారు. మనం తీసుకున్న చర్యలు భవిష్యత్ తరాలు ప్రశంసించాలి. మేము అధికారంలో ఉన్నాం కాబట్టి నీకు సంబంధం లేదు.. మా ఇష్టం అన్న విధంగా వ్యవహరించి అహంకారం ప్రదర్శిస్తే సమాజానికి మేలు జరగదు. రాష్ట్రంలోని కోటీ 50 లక్షల ఎకరాల భూమిలో 92.5 శాతం ఐదెకరాల లోపు రైతుల చేతుల్లోనే ఉన్నాయి. ప్రతి చేతికి పని వచ్చింది కాబట్టే .. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం రూ.90 వేల నుండి రూ.3.12 లక్షలకు చేరింది. దేశంలోని ప్రజల యొక్క మౌలిక సమస్యల పరిష్కారంలో కేంద్రంలోని కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయి%ౌ% దానినే మావోయిస్టులు ప్రశ్నిస్తున్నారు అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.దేశంలో మావోయిస్టులు ప్రభావం చూయిస్తున్నది ఆరు రాష్ట్రాలు మాత్రమేనని కేంద్రం చెబుతున్నది.. మరి దేశంలోని మిగతా రాష్ట్రాలు ఎందుకు అభివృద్ధి చెందడం లేదు..? మోడీ ప్రధాని అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఇచ్చిన ప్రకటనలలో గుజరాత్ మోడల్ అంటూ విద్యుచ్ఛక్తి అంశాన్ని ప్రధానంగా పేర్కొన్నారు.. 2014 నాటికి గుజరాత్‌ను సంపూర్ణ విద్యుద్దీకరణ చేశాం అని గొప్ప విజయంగా ప్రకటించారు. 2014 కు పూర్వం మూడున్నర దశాబ్దాల క్రితమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుద్దీకరణ పూర్తయింది. మోడీ ఇచ్చిన హామీలు నల్లధనం, ప్రతి ఒక్కరి ఖాతాకు రూ.15 లక్షలు అన్న వాటిని ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఎదుటి వ్యక్తులను బాధ్యులుగా చేసి ముందుకుపోతాం అని చెప్పడం విచారకరం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి చేయడానికి సాకులు వెతకకుండా వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తాం అంటే అంతిమంగా అరాచకానికి దారి తీస్తుంది.. వ్యవస్థ మీద ప్రజలు విశ్వాసం కోల్పోతారు. ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని ఒకప్పుడు వచ్చిన తీర్పును దేశం మొత్తం కీర్తించింది.. ప్రధాని విద్యార్హతలను ప్రశ్నించిన యువకుడి మీద కేసు పెట్టి జైలుకు పంపారు. ఆధునిక యుగంలో ఎంతో పరిపక్వత ఉన్న ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వాల నియంత పోకడలు చెల్లవు. తెలంగాణ రైతాంగ పోరాటంలో రైతులను, యువతను పొట్టన పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది, నెహ్రూ ప్రభుత్వానిది. చట్టబద్ద పాలన ముసుగులో ప్రజలను వంచించడం పాలకులకు చెల్లదు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. 1969లో తెలంగాణ ఉద్యమంలో 369 మందిని ఇందిరాగాంధీ ప్రభుత్వం పొట్టన పెట్టుకుంది.. ఎమర్జెన్సీలో అనేక మంది విద్యార్థి నేతలను చంపింది. ఈ దేశంలో ఎన్‌కౌంటర్లను సృష్టించింది కాంగ్రెస్ పార్టీ.. క్రూరంగా హింసించి అణచివేసింది. ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఇందిరాగాంధీని టెర్రరిస్టులతో చేతులు కలిపిన వారు చంపేశారు.. కానీ కాంగ్రెస్ పార్టీ దానిని సిక్కు సమాజానికి ఆపాదించి 4 వేల మంది సిక్కులను ఊచకోత కోసింది. 1991లో ఎల్టీటీఈ తీవ్రవాదులు ఆత్మాహుతి దళంగా ఏర్పడి రాజీవ్ గాంధీని పొట్టన పెట్టుకున్నారు.. కానీ కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో ఎన్టీ రామారావు ఆస్తులను, సినిమా టాకీసులను తగులబెట్టింది. ఎల్‌టీటీఈ చేసిన దానికి ఎన్టీఆర్ ఆస్తులకు ఏం సంబంధం.. తమకు నచ్చని వారి మీద దాడులు చేసే సంస్కృతికి తెరలేపింది కాంగ్రెస్ పార్టీనే అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.సిరిసిల్లలో కేటీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని కాంగ్రెస్ దాడికి దిగడం దేనికి సంకేతం. గత ప్రభుత్వంలో సీఎస్‌ఆర్ నిధులు, స్వంత డబ్బులతో కేటీఆర్ పుట్టినరోజు సంధర్భంగా గిఫ్ట్ ఎ స్మైల్ కింద ఏడు అంబులెన్సులను సమకూర్చాం.. దానికి ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదు.. కానీ ప్రభుత్వం మారగానే వాటి మీద రేవంత్ రెడ్డి ఫోటోలు పెట్టారు. ప్రభుత్వాల తప్పిదాలను సమాజం హర్షించదు.. చరిత్ర క్షమించదు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.నల్లచట్టాలకు వ్యతిరేకంగా 16 నెలల పాటు ఢిల్లీ చుట్టూ రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమం చారిత్రాత్మకమైనది.. ఇందులో 700 మంది చనిపోవడం బాధాకరం. వారితో చర్చలు జరపకుండా ఆ ఉద్యమాన్ని కూడా కించపరిచారు.. అది దేశవ్యాప్తం అవుతుంది అన్న విషయం తెలుసుకుని ప్రధానమంత్రి దేశానికి క్షమాపణలు చెప్పారు. ఆపరేషన్ కగార్ విషయంలో కూడా అలాంటి తప్పిదానికి కేంద్రం పాల్పడకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలి. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడా సాయుధ పోరాటాలు విజయవంతమైన చరిత్ర లేదు.. మావోయిస్టులు కూడా ఈ విషయంలో ఆలోచించి ముందుకు రావాలి. ఈ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దేశంలోని వనరులను సద్వినియోగం చేసుకుని ప్రపంచంలోనే భారతదేశం అగ్రదేశంగా ఎదిగేలా చూడాలని కోరుకుంటున్నాం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

## జమ్మికుంట లో ఘనంగా జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి నివాళులు..



జమ్మికుంట మే 27: భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మే 27 1964లో మరణించారు. ఈ సందర్భంగా జమ్మికుంట స్థానిక గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మండల నాయకుల ఆధ్వర్యంలో నేటికీ జవహర్లాల్ నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మహమ్మద్ సజ్జు, మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని భావితరాలను జవహర్లాల్ నెహ్రూ ఆశయాల బాటలో నడిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు నియోజకవర్గస్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి టెంపుల్, కాలనీ ప్రజల అవసరాల కోసం బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్

### బండి సంజయ్ కికృతజ్ఞతలు తెలిపిన దేవాలయ కమిటీ బాధ్యులు, కాలనీ ప్రజలు




తిమ్మాపూర్ మండలం మే 27:అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయము, స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ వేయించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి గుడి , స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం దేవాలయ, కాలనీ చౌరస్తాలో బోర్ వేయించాలని వినతిపత్రం సమర్పించారు. ఆ సమయంలో తప్పకుండా బోరు వేయిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బోర్ వెల్ వేసినందుకు దేవాలయ, కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర లు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు దేవాలయ కమిటీ , కాలనీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.

# కరీంనగర్ జిల్లా పి ఈ టి ఏ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి




కరీంనగర్ మే 27: వ్యాయామ ఉపాధ్యాయులు సమాజంలో చాలా కీలకమని వారి ద్వారానే విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు విజయం సాధించే మార్గాలు తెలుస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థలు అధినేత వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాలలో నూతనంగా ఏర్పడిన కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులను ఘనంగా సన్మానించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాయామ విద్య ద్వారా విద్యార్థులకు అనేక లాభాలు జరుగుతాయని విద్యను అత్యుత్తమ మార్గంలో బోధించేది వ్యాయామ విద్య ఉపాధ్యాయులు మాత్రమేనని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ ప్రతి ఒక్కరు వ్యాయామ ఉపాధ్యాయుల మాటలను అనుసరించి అమలుపరిచి విజయం వైపు పయనించాలని సూచించారు. కరీంనగర్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉన్నదని వారి ద్వారా కరీంనగర్ జిల్లా ఖ్యాతి రెట్టింపు అవుతున్నాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. అదేవిధంగా పెటా వారికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల వారి తరఫున అన్నివేళలో అందుబాటులో ఉంటామని వారు చేపట్టే కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పాటైన కరీంనగర్ జిల్లా న్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం కార్యవర్గాన్ని వారు సన్మానించారు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ శంకరయ్య ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సిహెచ్ శ్రీనివాస్ సంఘ గౌరవ అధ్యక్షులు ఎస్.సారయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ బి. జ్యోతి కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెటా సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.


## రాజీవ్ యువ వికాస ఇంటర్వ్యూలకు భారీగా దరఖాస్తుదారులు



పెగడపల్లి (ధర్మపురి) :మే 27 : జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో రాజీవ్ యువ వికాస దరఖాస్తుదారులకు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రాజీవ్ యువ వికాస్ పథకానికి మంజూరయ్యే యూనిట్లకు నిరుద్యోగ యువతీ, యువకులు భారీగా దరఖాస్తులు చేసుకోగా 1277 మంది దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు మంగళవారం చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, ఐకెపి ఎపిఎం సమత, ఎంపిఓ మహేందర్, మండల పరిధిలోని 7 బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## కొత్త ఇల్లు కొనింది.. ఇప్పుడు ఫ్యామిలీతో శ్రీలంకలో వాలింది..






యాంకర్‌గా తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గరైన అనసూయ ఇప్పుడు నటిగా రాణిస్తుంది. రంగస్థలంలో రంగమ్మత్త పాత్ర అనసూయ ఫేట్‌ని మార్చింది అని చెప్పాలి. ఈ సినిమా తర్వాత అనసూయకి వరుస అవకాశాలు రావడం, వాటితో తన సత్తా నిరూపించుకోవడం మనం చూశాం. పుష్ప ఫ్రాంచైజీలో దాక్షాయణి అనే పాత్రలో నటించి దేశ వ్యాప్తంగా మంచి క్రేజ్ తెచ్చుకుంది అనసూయ. ఇక ఇప్పుడు టీవీ షోలలో జడ్జిగా కూడా సందడి చేస్తుంది. సోషల్ మీడియాలో అయితే ఈ అమ్మడి రచ్చ పీక్స్‌లోనే ఉంటుంది. షార్ట్ డ్రెస్సులు, నెక్ లెస్ బ్లౌజ్, టాప్ లెస్ డ్రెస్సులతో తన అందాలన్ని చూపిస్తూ అబ్బాయిలకు నేత్రానందాన్ని కలిగిస్తుంది. ఇక ఇద్దరు పిల్లలు, భర్తతో హ్యాపీగా ఫ్యామిలీ లీడ్ చేస్తున్న ఈ అమ్మడు ఖాళీ సమయాలలో విహార యాత్రలకి కూడా వెళుతుంటుంది. సమ్మర్ వెకేషన్‌లో భాగంగా అనసూయ ఫ్యామిలీతో కలిసి శ్రీలంకకు వెళ్లి ఎంజాయ్ చేస్తూ ఫోటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ పిక్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. చిన్న పిల్లలా మారి జింకలు, ఏనుగులతో కలిసి సందడి చేస్తుంది. అనసూయ ఏ పోస్ట్ పెట్టిన కూడా అది క్షణాలలో వైరల్ అవుతుంటుంది. ఇప్పుడు అనసూయ శ్రీలంక టూర్ పిక్స్ కూడా సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేస్తున్నాయి. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలనే పాలసీని పాటిస్తూ రెండు చేతులా సంపాదిస్తుంది. ఈ క్రమంలోనే లగ్జరీ హౌజ్ కొనుగోలు చేసింది అనసూయ. పెద్ద కొడుకు శౌర్య భరద్వాజ్ కు ఉపనయనం అంటూ ఫ్యామిలీ ఫంక్షన్ కూడా చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలని కూడా షేర్ చేసింది. ఇక హోమం రోజు తన ఇంట్లోకి హనుమంతుడు వచ్చాడంటూ ఎమోషనల్ అయింది. ఇదంతా ఒక ఎత్తయితే, రీసెంట్‌గా సంప్రదాయ చీరకట్టులో దిగిన ఫోటోలను షేర్ చేస్తూ, దాని వెనుక ఉన్న కష్టాలను సిగ్గుపడకుండా చెప్పింది. ఈ చీరకట్టులో ఉన్న అందం, ఆ అనుభూతి మాటల్లో చెప్పలేనిది. అయితే వెనుక కొన్ని సవాళు కూడా ఉన్నాయి. పదహారు గంటల సుదీర్ఘ షూటింగ్ సమయంలో, సరైన టైమ్ కు బాత్రూమ్ కి వెళ్లలేని ఇబ్బంది కలుగుతుంది. అయిన కూడా ఈ పోరాటంలో ప్రతి అంశం నాకు ఎంతో విలువైంది అని చెప్పుకొచ్చింది.

## రెండోమారు తెలంగాణ ఆడపడుచుగా?



'మహానటి' సావిత్రిగా శిఖర సమానమైన అభినయాన్ని ప్రదర్శించిన కీర్తిసురేష్.. 'సర్కారువారి పాట'లో కళావతిగా యువతరం కంటికి కునుకు లేకుండా చేశారు. నటిగా ఈ పొంతన లేని కోణాలు ఆమెను నిజంగానే మహానటిని చేశాయి. ప్రస్తుతం అటు సినిమాలు, ఇటు వెబ్ సిరీస్‌లు అంటూ క్షణం తీరిక లేకుండా కెరీర్ సాగిస్తున్నారు కీర్తి సురేశ్. చెన్నయ్ టూ ముంబై వయా హైదరాబాద్.. ఇది ప్రస్తుతం కీర్తి సురేశ్ పరిస్థితి. 'అక్క' అనే వెబ్ సిరీస్‌తో పాటు, తమిళంలో 'రివాల్వర్ రీటా' అనే సినిమా కూడా చేస్తున్నారు. ఇక తెలుగులో 'బలగం'ఫేం వేణు యల్దెండి దర్శకత్వంలో రూపొందనున్న 'ఎల్లమ్మ'లో టైటిల్ రోల్ కీర్తి సురేషే అని ఫిల్మ్ సర్కిల్స్‌లో వార్త బలంగా వినిపి స్తున్నది. ఇప్పటికే 'దసరా' సినిమాలో తెలంగాణ మహిళగా అద్భుతం గా నటించారు కీర్తి. ఇప్పుడు 'ఎల్లమ్మ'గా ఆమె ఖరారైన మాట నిజమైతే.. రెండోసారి తెలంగాణ పడుచుగా కనిపిస్తారన్నమాట. వేణు యల్దెండి దర్శకత్వం వహించనున్న ఈ చిత్రం తెలంగాణ సంస్కృతి, నమ్మకాల నేపథ్యంలో సాగుతుందని తెలుస్తున్నది. వచ్చే నెలలోనే ఈ సినిమా షూటింగ్ మొదలుకానున్నదట.

## అక్కినేని అఖిల్ పెళ్లికి వేళాయే..



అక్కినేని మూడో తరం హీరోలు నాగ చైతన్య, అఖిల్ ఇప్పుడిప్పుడే కెరీర్‌లో గాడిన పడుతున్నారు. నాగ చైతన్య తండేల్ చిత్రం పెద్ద హిట్ కాగా, అఖిల్ కూడా తన తదుపరి సినిమాతో భారీ హిట్ కొట్టడం ఖాయం అనే టాక్ వినిపిస్తుంది. కెరీర్ విషయం కాసేపు పక్కన పెడితే వీరి పర్సనల్ లైఫ్ కాస్త డిస్ట్రబ్ అయింది. నాగ చైతన్య.. సమంతని ప్రేమించి పెళ్లి చేసుకున్నా కొద్ది రోజుల తర్వాత వారిద్దరు విడిపోయారు. ఇక అఖిల్%ా% శ్రేయా భూపాల్‌తో నిశ్చితార్థం చేసుకున్నా ఆ రిలేషన్ పెళ్లి వరకు వెళ్లలేదు. అయితే నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య 2024 డిసెంబర్ లో నటి శోభిత ధూళిపాళను వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ జంట సంతోషంగానే ఉంది. ఇక అఖిల్ కూడా పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్‌డ్జీ కుమార్తె జైనబ్‌తో అఖిల్ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. గత సంవత్సరం నవంబర్ 26న వీరి నిశ్చితార్థం జరగగా, అందుకు సంబంధించిన ఫొటోలని నాగార్జున తన సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఇక నిశ్చితార్థం తర్వాత ఈ జంట పలుమార్లు ఎయిర్‌పోర్ట్‌లో కనిపించారు. సరదాగా వెకేషన్స్‌కి వెళుతూ ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. ఇక అక్కినేని అఖిల్ వివాహం ఖరారైనట్లు తెలుస్తోంది. జూన్ 6న ఆయన పెళ్లి జరగబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన అయితే రావలసి ఉంది. ప్రస్తుతం పెళ్లి ఏర్పాట్లు జరుగుతున్నాయని అంటున్నారు. అక్కినేని అఖిల్ సిసింద్రీ (1994) చిత్రంతో బాల నటుడిగా సినిమా పరిశ్రమలో అడుగుపెట్టారు. ఇక అఖిల్ (2015) సినిమాతో పూర్తిస్థాయి హీరోగా అరంగేట్రం చేశాడు. హీరోగా తొలి సినిమాతోనే ఫిలింఫేర్ అవార్డును గెలుచుకున్నా కాని ప్రేక్షకులని అంతగా మెప్పించలేకపోయాడు. ఆ తర్వాత హలో (2017), మిస్టర్ మజ్ను (2019), మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ (2021) చిత్రాలు చేశాడు. గతేడాది ఏజెంట్ చిత్రంతో పలకరించాడు. ఇలా వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నా హిట్ అనేది అందుకోలేకపోతున్నాడు. ఇక ప్రస్తుతం అఖిల్ లెనిన్ అనే మూవీ చేస్తున్నాడు. ఈ చిత్రానికి కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తుండగా, ఇందులో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. ఇటీవల రిలీజైన టైటిల్




## వీడిన సస్పెన్స్.. నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు




మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు. ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో వైరల్ అవుతోంది. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా నవీన్ పొలిశెట్టికి ప్రమాదం కారణంగా ఆలస్యమైంది. తాజాగా మేకర్స్ చాలా రోజులకు రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 26న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ విడుదల చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తుండటం చూడొచ్చు. ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా..?: రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై అంచనాలు అమాంతం చేస్తోంది.

## మిస్ అయిన కన్నప్ప హార్డ్ డ్రైవ్



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పకి ఊహించని సమస్యలు ఎదురవుతున్నాయి. సినిమాని ఎప్పుడో రిలీజ్ చేయాలని అనుకున్నా కుదరక జూన్ 27న ప్రేక్షకుల ముందుకు తెచ్చే ప్లాన్ చేస్తున్నారు. చిత్రంలో అన్ని ఇండస్ట్రీలకి సంబంధించిన స్టార్స్ ఉండడంతో మూవీపై అందరిలో చాలా ఆసక్తి నెలకొంది. చిత్రంలో విష్ణు మంచుతో పాటు, ప్రభాస్, మోహన్ బాబు, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, అక్షయ్ కుమార్, ఐశ్వర్య రాజేష్, శరత్ కుమార్, బ్రహ్మానందం, మధుబాల, ముఖేష్ రిషి, కరుణాస్, యోగి బాబు, సప్తగిరి, రఘు బాబు, , దేవరాజ్, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా , విష్ణు కూతుళ్లు ఇలా చాలా మంది స్టార్స్ ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు. తెలుగుతో పాటు హిందీ, మలయాళం, కన్నడ, తమిళ్.. ఇలా పలు ప్రాంతీయ భాషల్లో కన్నప్ప సినిమాని భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ప్రస్తుతం కన్నప్ప సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. మరి కొద్ది రోజులలో విడుదల కానున్న ఈ సినిమా హార్డ్‌డ్రైవ్ మిస్ అయింది. కన్నప్ప మూవీకి సంబంధించిన విలువైన సమాచారంతో కూడిన హార్డ్ డ్రైవ్ మాయమైనట్లు ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. కోకాపేటకు చెందిన రెడ్డి విజయ్‌కుమార్ ట్వంటీఫోర్ ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా ఉన్నారు. అయితే కన్నప్ప సినిమా కంటెంట్ ఉన్న హార్డ్ డ్రైవ్‌ను ముంబైలోని హెచ్‌ఐవీఈ స్టూడియోస్ ఇటీవల కొరియర్ ద్వారా ఫిలింనగర్‌లోని విజయ్ కుమార్ కార్యాలయానికి పంపింది. ఈ నెల 25వ తేదీన ఆ కొరియర్ పార్శిల్‌ను కార్యాలయంలో పనిచేసే ఆఫీస్‌బాయ్ రఘు తీసుకున్నాడు. కొరియర్ వచ్చిందన్న విషయాన్ని అతను ఎవరికి చెప్పకుండా చరిత అనే మహిళకు ఇచ్చినట్టు తెలిసింది. ఆ తర్వాతి నుంచి ఇద్దరూ కనిపించకుండా పోయారు. అయితే తమ సినిమా ప్రాజెక్టుకు నష్టం కలిగించాలనే దురుద్దేశంతో గుర్తుతెలియని వ్యక్తుల మార్గనిర్దేశంలో రఘు, చరిత ఈ కుట్రకు పాల్పడ్డారని విజయ్‌కుమార్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దీనిపై దర్యాప్తు జరుపుతున్నారు. హార్డ్‌డ్రైవ్ అపహరణ వెనుక ఉన్న వ్యక్తులను, వారి ఉద్దేశాలను ఏంటో కనుగొనే పనిలో పోలీసులు ఉన్నారు.

### ధాన్యం బస్తాలు మిల్లులకు వేగంగా తరలించాలి : కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అర్వపల్లి, మే 27 : ధాన్యం కాంటా వేసిన బస్తాలను మిల్లులకి వేగవంతంగా తరలించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని, తిమ్మాపురం-1 ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లారీలను సర్దుబాటు చేసి కొనుగోలు కేంద్రాలకి పంపుతామని, నేడు సాయంత్రం లోపు కాంటా వేసిన బస్తాలను మిల్లులకి తరలించాలని సూచించారు. అకాల వర్షాలకి వడ్లు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకుని వెంటనే ధాన్యం లారీలకి లోడ్ చేయాలన్నారు. ఆయా కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి ఎన్ని లోడ్లు తరలించారని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం ఐకేపీ నుండి 8 వేల క్వింటాలు, తిమ్మాపురం-1 నుండి 16,950 క్వింటాల ధాన్యం మిల్లులకి ఎగుమతి చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డీఎం ప్రసాద్, తాసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ గోపి, సంఘం సభ్యులు, రైతులు ఉన్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.